సోమవారం, హైదరాబాద్
28 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:315

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## సీనియర్లు రెస్ట్ తీసుకోబోతున్నారా?

**టికెట్ కోసం దరఖాస్తులు చేసుకోని కీలక నేతలు**

**వారిలో జానారెడ్డి, వీహెచ్, గీతారెడ్డి, మల్లు రవి, కోదండరెడ్డి**

**కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా జరుగుతున్న చర్చ**

పాలిట్రిక్స్ 2లో





# కాంగ్రెస్ 4జీ.. బీఆర్ఎస్ 2జీ.. ఎంఐఎం 3జీ పార్టీలు

**కారు స్టీరింగ్ ఒవైసీ చేతుల్లో ఉంది**

**సోనియా కుటుంబం కోసం కాంగ్రెస్ పని చేస్తే..**

**కల్వకుంట్ల కుటుంబం కోసం బీఆర్ఎస్ పని చేస్తుంది**

**కేసీఆర్ సర్కార్ ను ఇంటికి పంపించే టైమొచ్చింది**

**అమరుల ప్రాణాలకు విలువ లేకుండా చేశారు**

**ఖమ్మం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

**విశాలభారతి స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ది వంశపారపర్య పార్టీ.., అంటే 4జీ పార్టీ అని, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీ అని, అదే బీఆర్ఎస్ 2జీ పార్టీ అని, కేసీఆర్, కేటీఆర్ అని, అదే ఓవైసీది 3జీ పార్టీ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఘాటు విమర్శలు చేశారు. 2జీ, 3జీ, 4జీ పార్టీలకు కాలం చెల్లిందని, త్వరలో దేశంలో, తెలంగాణలో వచ్చేది మోడీజీ పార్టీ అని, అదే ప్రజల పార్టీ అని ఆయన వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ఆదివారం నిర్వహించిన రైతు గోస.. బీజేపీ భరోసా పేరిట నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ పై ఘాటు విమర్శలు చేశారు. తెలంగానలో కేసీఆర్ సర్కార్ ను గద్దె దింపాలా వద్దా? అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. తిరుపతి వెంకటేశ్వరుడి ఆశీస్సులు పొంది ఖమ్మం సభకు వచ్చినట్లుగా ఆయన చెప్పారు. ఖమ్మంలోని సంభాద్రి లక్ష్మీ నరసింహుడి ఆశీస్సులు పొంది తన స్పీచ్ మొదలుపెడుతున్నట్లు

..మిగతా |2| లో



## సూర్యాపేట బీఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గపోరు

– వట్టె జానయ్యపై అక్రమ కేసులు ఎత్తివేయాలని అనుచరుల ఆందోళన

– మంత్రి జగదీశ్‌రెడ్డి కక్షసాధిస్తున్నారని ఆరోపణ

– గాంధీ పార్క్ నుంచి జనగాం చౌరస్తా వరకు భారీ ర్యాలీ

**సూర్యాపేట, విశాల భారతి :**

సూర్యాపేటలో వర్గపోరు భగ్గుమంది. ఉమ్మడి నల్లగొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన అనుచరులు జిల్లా కేంద్రంలో ఆదివారం ఆందోళనకు దిగారు. సూర్యాపేట గాంధీ పార్క్ నుంచి జనగాం చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీశారు. మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన తెలిపారు. అనంతరం సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు.

**మంత్రి అవినీతి చిట్టా బయట పెడతా**

ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాననే భయంతోనే జగదీశ్‌రెడ్డి తనపై కేసులు పెట్టిస్తున్నారన్నారు. కేసులు ఎత్తివేసేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. మంత్రిపై జానయ్య అవినీతి ఆరోపణలు చేశారు. ఆయన అవినీతి చిట్టా తనవద్ద ఉందని తెలిపారు. అవినీతిని ప్రశ్నించినందుకే తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. త్వరలో మంత్రి అవినీతి చిట్టాను బయటపెడతానని జానయ్య హెచ్చరించారు. సూర్యాపేట నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని ఆరోపించారు.

**ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం**

జానయ్య సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక మాట్లాడుతూ ఒక్క రోజులోనే 70 కి పైగా కేసులు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. బహుజన వాదం ఎత్తుకున్నందుకే మంత్రి జగదీశ్‌రెడ్డి తన భర్తపై కక్ష పెంచుకొని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని స్పష్టం చేశారు. ఆయన అనుచరులు గాంధీనగర్ నుంచి జనగాం క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీగా బయలుదేరగా రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, జానయ్య మద్దతుదారులకు మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. జానయ్య మద్దతుదారులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అంతకుముందు జానయ్య అనుచరులు మంత్రి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు.

## కంటోన్మెంట్‌లో రె‘బెల్స్’

- ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తామంటున్నఆశావహులు
- పట్టించుకోని నియోజకవర్గ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి
- అసంతృప్తులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి దివంగత ఎమ్మెల్యే సాయన్న వారసురాలిగా లాస్యను సీఎం కేసీఆర్ఎంపిక చేయడం శుభపరిణామమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఓటర్లు పార్టీలకతీతంగా లాస్య ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే ఆఫీస్‌లో మంత్రి శ్రీనివాస్ యాదవ్ తొలిసారిగా మీడియా తో మాట్లాడారు. ఇక్కడ మరెవ్వరు పోటీ చేసినా ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. అయితే కంటోన్మెంట్ ఇన్‌చార్జిగా ఉన్నా రాజశేఖర్ రెడ్డి ఏం మాట్లాడడం లేదని, కానీ మంత్రి మాత్రం నియోజకవర్గం లో అప్పుడే ప్రచారం షురూ చేసి దూసుకుపోతున్నారని స్థానిక నేతలు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.



**ఇన్‌చార్జి ఫోకస్ నిల్**

కాగా కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డి ఇక్కడ ఫోకస్‌చేయడం లేదన్న చర్చ సాగుతోంది. మైనంపల్లి ఎపిసోడ్ తర్వాత మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యే గా అవకాశం ఉండవచ్చన్న ఆలోచనతో కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా నియోజకవర్గంలో మరో ముగ్గురు నేతలు టికెట్ ఆశించినా.. కేసీఆర్‌వారసత్వ రాజకీయాలకు మాత్రమే అవకాశం కల్పించారన్న చర్చ సాగుతోంది.

**రెబల్స్ భయం**

వారు బీఆర్ఎస్ నుంచే రెబల్‌గా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. రెబల్‌గా పోటీ చేస్తే పార్టీ వేటు వేసే అవకాశం ఉండడంతో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ లో వారసత్వం రాజకీయాలను ఓటర్లు స్వాగతిస్తారా? లేక చెక్ పెడతారా? బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారా? లేక బీఆర్ఎస్‌రెబల్‌ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుస్తారా చూడాల్సి ఉంది.

## నిజామాబాద్‌కు ప్రముఖ ఐటీ కంపెనీ

-చికాగోలో మంత్రి కేటీఆర్ చర్చలు

**వెబ్ డెస్క్,విశాల భారతి:** మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో భాగంగా వివిధ సంస్థల ప్రతినిధులను కలుస్తున్నారు. మంత్రి కేటీఆర్‌తో పాటు గ్లోబల్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల ఇవాళ నిజామాబాద్ ఐటీ హబ్‌ని ప్రమోట్ చేసే కార్యక్రమంలో భాగంగా చికాగోలో క్రిటికల్ రివర్ కంపెనీ ప్రతినిధులను కలిశారు. నిజామాబాద్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనెక్టివిటీకి అన్ని రకాలుగా సదుపాయాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం కాలిఫోర్నియా, హైదరాబాద్, విజయవాడలో కలిపి వెయ్యిమంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న



ఈ సంస్థ రాబోయే రోజుల్లో నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీ ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. నిజామాబాద్ ఐటీ హబ్ లో ప్రస్తుతం ఐటీ దిగ్గజ సంస్థలు కార్యకలాపాలు మొదలు పెట్టాయని, నిజామాబాద్‌లో ఐటీ రంగానికి వివిధ సంస్థల నుంచి అవకాశాలను తీసుకు వస్తున్న మహేష్ బిగాలను మంత్రి కేటీఆర్ అభినందించారు.



## హాట్ హాట్‌గా నకిరేకల్ రాజకీయం

- బీఆర్ఎస్‌కు వేముల వీరేశం రాజీనామా
- కాంగ్రెస్ పార్టీ లో చేరుతానంటూ సంకేతాలు..
- పార్టీని నమ్ముకున్న మేమేం కావాలంటున్న లోకల్ లీడర్స్
- ఫస్ట్ ప్రయారిటీ కాంగ్రెస్.. లేకుంటే ఇండిపెండెంట్..
- పోటీ మాత్రం పక్కా అంటున్న మాజీ ఎమ్మెల్యే
- పథకాలే తనను గెలిపిస్తాయని ‘చిరుమర్తి’ ధీమా
- బీజేపీ, బీఎస్పీ ప్రచారం షురూ..

పాలిట్రిక్స్ 2లో

పాలిట్రిక్స్



# నాలుగున్నరేళ్లుగా రుణమాఫీ చేస్తామని మోసం

- రింగ్‌రోడ్డు, హైదరాబాద్ భూములు అమ్మి రుణమాఫీ చేస్తున్నారు
- రైతులకు ఇచ్చే సబ్సిడీలన్నీ ఎత్తేశారు
- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**ఖమ్మం,విశాల భారతి:** ఖమ్మం గడ్డ నుంచి తెలంగాణ రైతులకు భరోసా ఇచ్చేందుకు అమిత్ షా వచ్చారని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. నాలుగున్నరేళ్లుగా కేసీఆర్ రుణమాఫీ చేస్తామని మోసం చేశారని విమర్శించారు. రింగ్‌రోడ్డు, హైదరాబాద్ భూములు అమ్మి రుణమాఫీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చే అనేక సబ్సిడీలను ముఖ్యమంత్రి ఎత్తేశారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. బీజేపీకి అధికారమిస్తే కిలో తరుగు కూడా లేకుండా పంటంతా కొంటామని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఎత్తేసిన సబ్సిడీలను.. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పారు. బంగారు తెలంగాణ మాటల్లోనే కానీ.. చేతల్లో లేదని విమర్శించారు. కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేశారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. అవినీతిపరుల గుండెల్లో అమిత్ షా చిచ్చర పిడుగు అని బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ దొంగ దీక్షను బయటపెట్టిన జిల్లా.. ఖమ్మం జిల్లా అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మళ్లీ మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని ఆరోపించారు. సీఎంకు ఎన్నికలు వస్తేనే హామీలు గుర్తుకు వస్తాయని విమర్శించారు. కేసీఆర్, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని.. డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే తెలంగాణ బాగుపడుతుందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# నూకలు మాకు కాదు.. బీజేపీకి చెల్లిపోయాయి

## -రాబోయే ఎన్నికల్లో మీరు మాజీలే
## -అమిత్ షా వ్యాఖ్యలపై మంత్రి హరీశ్ రావు ట్వీట్

**స్టేట్ బ్యురో, విశాల భారతి:**

ఖమ్మం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'నూకలు మాకు చెల్లడం కాదు.. తెలంగాణ ప్రజలు నూకలు తినాలని మీ మంత్రి పీయూష్ గోయల్ వెక్కిరించినప్పుడే భాజపాకు ఇక్కడ నూకలు చెల్లిపోయాయి. బ్యాట్ సరిగా పట్టుకోవడం చేతకాని మీ అబ్బాయికి ఏకంగా బీసీసీఐలో కీలక పదవి ఎలా వరించిందో అందరికీ తెలుసు. అలాంటిది మీరు కుటుంబ పాలన గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. పెద్ద ఎత్తున రైతులు ఉద్యమిస్తే కార్పొరేట్ కొమ్ముకాసే చట్టాలను ఉపసంహరించుకుని తోకముడిచిన మీరా.. రైతు బాంధవుడైన కేసీఆర్‌ను విమర్శించేది. 2జీ 3జీ 4జీ కాదు.. కేంద్రంలో దశాబ్ద కాలంగా నాజీలను



మించిన నియంతృత్వ పాలన మీది. రాబోయే ఎన్నికల్లో మీరు మాజీలే. సీఎం పదవి కాదు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సింగిల్ డిజిట్ తెచ్చుకునే ప్రయత్నం చేయండి. అబద్ధపు విమర్శలు, అవుట్ డేటెడ్ ఆరోపణలతో రాసిచ్చిన స్క్రిప్ట్‌తో కేంద్రం హోం మంత్రి స్కిట్ చేశారు' అంటూ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు.



# సీనియర్లు రెస్ట్ తీసుకోబోతున్నారా?

## టికెట్ కోసం దరఖాస్తులు చేసుకోని కీలక నేతలు
## వారిలో జానారెడ్డి, వీహెచ్, గీతారెడ్డి, మల్లు రవి, కోదండరెడ్డి
## కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా జరుగుతున్న చర్చ

**విశాలభారతి, స్టేట్‌బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీలో అసెంబ్లీ టికెట్ కోసం చేసుకునే దరఖాస్తుల గడువు రెండు రోజుల క్రితం ముగిసింది. వివిధ నియోజకవర్గాల నుంచి తమకు అవకాశం ఇవ్వాలని ఆశావహులు అప్లై చేసుకున్నారు. అయితే ఈ సారి సీనియర్లు అయిన కీలక నేతలు ఎవరూ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోలేదు. వారిలో జానారెడ్డి, వీహెచ్, గీతారెడ్డి, మల్లు రవి, కోదండరెడ్డి లాంటి నేతలు ఉన్నారు. వారు ఎందుకు దరఖాస్తు చేసుకోలేదన్న చర్చ నడుస్తోంది. వెయ్యిమంది రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,000 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నట్టు గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 18న మొదలైన ప్రక్రియ 25న ముగిసింది. ఆఖరి రోజు కూడా భారీ సంఖ్యలో ఆశావహులు గాంధీభవన్‌కు తరలివచ్చారు. అత్యధికంగా ఇల్లందు సెగ్మెంట్ నుంచి 38 దరఖాస్తులు వచ్చినట్లు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. అయితే టికెట్ల కోసం సీనియర్ నేతలు దరఖాస్తు చేసుకోకపోవడమే చర్చనీయాంశంగా మారింది. కొడంగల్ నుంచి పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డి, ఎల్బీనగర్ నుంచి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, నాగార్జున సాగర్ నుంచి జానారెడ్డి కుమారులు రఘువీర్‌రెడ్డి, జయవీర్‌రెడ్డిలు దరఖాస్తు చేసుకున్నారు. సనత్ నగర్ టికెట్ కోసం మర్రి శశిధర్ రెడ్డి కుమారుడు ఆదిత్యరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.

# కాంగ్రెస్ 4జీ.. బీఆర్ఎస్ 2జీ.. ఎంఐఎం 3జీ పార్టీలు



మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాలు వచ్చే నెలలో ఉన్నాయని, 75వ విమోచన దినోత్సవం ఖమ్మం నుంచే ప్రారంభమైందన్నారు. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన స్వతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, సర్దార్ జమలాపూర్ కేశవరావుకు షా నివాళులర్పించారు. కేసీఆర్ కు తాను ఒక్కటి చెప్పదలుచుకున్నానని, రజాకార్ల రాజకీయ పార్టీ, మజ్లిస్ అధినేత ఓవైసీ మద్దతుతో కొనసాగుతున్న కేసీఆర్ సర్కారుకు నూకలు చెల్లాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో అక్రమ, అవినీతి, కుటుంబ పాలకులకు తిరోగమనం మొదలైందని వెల్లడించారు. ఇది చెప్పేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ కోసం ఎందరో యువకులు ప్రాణాలర్పించారని, కానీ కేసీఆర్ 9 ఏండ్లుగా ఓవైసీ తో జట్టు కట్టి తెలంగాణ అమరవీరుల స్వప్నాలను చెల్లాచెదురు చేశారని ధ్వజమెత్తారు. వారి ప్రాణాలకు విలువ లేకుండా చేశారని ఫైరయ్యారు. ఓవైసీ మెప్పు కోసం తెలంగాణ ప్రజలను కేసీఆర్ వంచించారని విరుచుకుపడ్డారు. ఖమ్మం ప్రజలు తన మాట గుర్తుంచుకోవాలని, త్వరలో ఎన్నికలు వస్తున్నాయని, కేసీఆర్ ప్రభుత్వం కుప్ప కూలిపోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

**భద్రాచలంను దక్షిణ అయోధ్యగా పేరుందని, అలాంటి ఈ ఆలయ నిర్మాణం కోసం భక్త రామదాసును ఎలా కష్టపడ్డాడో అందరికీ తెలుసని అమిత్ షా వ్యాఖ్యానించారు. నిజాం.. ఆయన్ను ఎలా ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసన్నారు. 17వ శతాబ్దం నుంచి రామనవమి సందర్భంగా స్వామివారికి అధికారంలో ఉన్న పాలకులు పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉందని, కానీ కేసీఆర్ ఆ సంప్రదాయాన్ని విస్మరించారని షా మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆయన కారు.. భద్రాచలం వరకు వెళ్తుందని, కానీ స్వామివారి వద్దకు మాత్రం వెళ్లదని చురకలంటించారు. ఎందుకంటే ఆ కారు స్టీరింగ్ ఓవైసీ చేతులో ఉంటుందని ఎద్దేవాచేశారు. తన మిత్రుడు ఓవైసీ బాధపడుతారని ఆయన ఆ పనిచేయబోరని వెల్లడించారు. కేసీఆర్ కు ఇక ఆ చింత వద్దని, ఆయన పని అయిపోయిందని, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అవసరం ఉండబోదని అమిత్ షా నొక్కి చెప్పారు. ఇక నుంచి కేసీఆర్ కారు భద్రాచలం వైపు రాబోదన్నారు. భవిష్యత్ లో అధికారంలోకి వచ్చేది బీజేపీ పార్టీయేనని, కమలం పువ్వును రాముడి పాదాల చెంత పెట్టేది తామేనని చెప్పకొచ్చారు. ఓవైసీ చేతిలో స్టీరింగ్ ఉన్న సీఎం కేసీఆర్ కారును మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందా? అని షా ప్రజలను ప్రశ్నించారు. కేసీఆర్.. తానే అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారని, భ్రమిస్తున్నారని చురకలంటించారు.**

బీజేపీ నేతలపై దాడులు, దౌర్జన్యాలు చేసి తమను అడ్డుకోవాలని చూస్తున్నారని, అవినీతిపై పోరాడిన కిషన్ రెడ్డిని అరెస్ట్ చేశారని, బండి సంజయ్ ని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, ఈటల రాజేందర్ ను సైతం అసెంబ్లీ నుంచి బయటకు పంపించారని అమిత్ షా ప్రస్తావించారు. సీఎం కేసీఆర్ ఈసారి కేటీఆర్ ను సీఎం చేయాలని చూస్తున్నారని, కానీ సీఎంగా కేసీఆర్ అవ్వడు.., కేటీఆర్ కూడా అవ్వడని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి పీఠమెక్కేది బీజేపీ మాత్రమేనని ధీమా వ్యక్తంచేశారు. కేసీఆర్.. పేదలకు ఇండ్లు ఇస్తామన్నారని, రైతులకు, దళితులకు, నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలిచ్చారని, కానీ 9 ఏండ్లలో కేసీఆర్ వారికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో రైతుల కోసం రూ.22 వేల కోట్ల బడ్జెట్ పెడితే.. బీజేపీ రూ.లక్ష 27 వేల కోట్లకు బడ్జెట్ పెంచిందన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు రూ.7 లక్షల కోట్లు లోన్లు ఇస్తే.. మోడీ ప్రభుత్వం 20 లక్షల కోట్ల రుణాలు ఇచ్చిందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 265 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పాదన జరిగితే బీజేపీ అధికారంలోకి వచ్చాక 313 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పాదన జరిగిందని వెల్లడించారు. ఒక్క విషయంలో కేసీఆర్.. చెవులు బాగా తెరిచి వినాలని, వరి ధాన్యం విషయంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులను నానా ఇబ్బందులు పెట్టింది.. దీనిపై కూడా రాజకీయం చేసిందని, కానీ కేంద్ర ప్రభుత్వమే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం కనీస మద్దతు ధరను 66 శాతం పెంచిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రధాన మంత్రి సమ్మాన్ యోజన కింద 11 కోట్ల మంది రైతులకు రూ.2 లక్షల 60 వేల కోట్లు పెట్టుబడి సాయం కింద అందజేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల తెలంగాణకు వచ్చారని, అయితే ఆయన పచ్చి అబద్ధాలు చెప్పారని అమిత్ షా విమర్శలు చేశారు. కేసీఆర్, బీజేపీ రహస్యంగా కలుస్తున్నాయని ఆయన అంటున్నారని, కానీ ఖర్గే ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కేసీఆర్ తో ఉన్నది ఓవైసీ, కాంగ్రెస్ మాత్రమేనని ఆయన నొక్కి చెప్పారు. కేసీఆర్ ను ఎదుర్కొనేది కాంగ్రెస్ కాదని, బీజేపీ మాత్రమేనని వెల్లడించారు. బీజేపీ.. కేసీఆర్ తో కలిసి వెళ్తుందా?.. బీజేపీ.. ఓవైసీతో కలుస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. ఓవైసీ ఉంటే.. బీజేపీ కనీసం వేదిక కూడా పంచుకోదనే విషయాన్ని ఖర్గే గుర్తుంచుకోవాలని అమిత్ షా ఘాటుగా స్పందించారు. ఎన్నికల తర్వాత ఒక్కటయ్యేది కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పదేళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని, అప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి కాంగ్రెస్ ఎన్ని నిధులు కేటాయించిందో ఖర్గే సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రానికి కాంగ్రెస్ రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇస్తే.. బీజేపీ కేవలం తెలంగాణకే.. రూ.2.80 లక్షల కోట్లు ఇచ్చిందని పేర్కొన్నారు. కేంద్రం 33 లక్షల కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించిందన్నారు. దేవవ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా కేంద్రం బియ్యం అందిస్తోందని, తెలంగాణలో 1 కోటి 90 లక్షల కుటుంబాలకు ఇస్తున్నట్లు చెప్పారు. ఉజ్వల యోజన కింద తెలంగాణలో 11 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ పంపిణీ చేశామన్నారు. తెలంగాణలో రెండున్నర లక్షల మందికి మోడీ సర్కార్ ఇండ్లను మంజూరు చేసిందని, కానీ కేసీఆర్ నిర్మించడంలేదన్నారు. కేసీఆర్.. రైతు వ్యతిరేకి అని, దళిత, బీసీ, మహిళ, యువత వ్యతిరేక ప్రభుత్వం బీఆర్ఎస్ అని షా విమర్శలు చేశారు. దీన్ని కూకటి వేళ్లతో పెకిలించివేయాలని పిలుపునిచ్చారు. అందుకు సమయం ఆసన్నమైందని షా పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను ఇంటికి పంపించాలని, కమలం గుర్తును నొక్కి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు.



## ఎన్నికలు వస్తేనే కేసీఆర్‌కు హామీలు గుర్తు వస్తాయి

ఎన్నికలు వస్తేనే సీఎం కేసీఆర్‌కు హామీలు గుర్తుకు వస్తాయని ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన 'రైతు గోస-భాజపా భరోసా' సభలో ఆయన మాట్లాడారు. మళ్లీ మోసం చేసేందుకే కేసీఆర్ ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే తెలంగాణ బాగుపడుతుందని ఉద్ఘాటించారు.

ఎంపీ బండి సంజయ్

# హాట్ హాట్‌గా నకిరేకల్ రాజకీయం

## బీఆర్ఎస్‌కు వేముల వీరేశం రాజీనామా
## కాంగ్రెస్ పార్టీ లో చేరుతానంటూ సంకేతాలు..
## పార్టీని నమ్ముకున్న మేమేం కావాలంటున్న లోకల్ లీడర్స్
## ఫస్ట్ ప్రయారిటీ కాంగ్రెస్.. లేకుంటే ఇండిపెండెంట్..
## పోటీ మాత్రం పక్కా అంటున్న మాజీ ఎమ్మెల్యే
## పథకాలే తనను గెలిపిస్తాయని 'చిరుమర్తి' ధీమా
## బీజేపీ, బీఎస్పీ ప్రచారం షురూ..




**నల్గొండ, విశాల భారతి :**

ఎలక్షన్ హీట్ షురూ అయ్యింది. నకిరేకల్ రాజకీయం హాట్‌హాట్‌గా సాగుతోంది. బీఆర్ఎస్ టికెట్‌కోసం ఇంతకాలం ఎదురు చూసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హైకమాండ్‌సిట్టింగ్ కే టికెట్ ఇవ్వడంతో బీఆర్ ఎస్‌కు రాజీనామా చేశారు. కాంగ్రెస్‌పార్టీలో చేరతానని సంకేతాలు ఇస్తున్నారు. అనివార్యకారణాల వల్ల పార్టీలో చేరకపోతే ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానని స్పష్టం చేస్తున్నారు. ఇక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివృద్ధి పనుల ప్రారంభాల్లో బిజీ బిజీగా తిరుగుతూ కేసీఆర్ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**నిరాశపరిచిన బీఆర్ఎస్‌హైకమాండ్**

మాజీ ఎమ్మెల్యే వీరేశం 2014లో బీఆర్ ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. 2018లో మళ్లీ పోటీ చేసి నాటి కాంగ్రెస్ అభ్యర్థి అయిన చిరుమర్తి చేతిలో స్వల్ప మెజారిటీ తేడాతో ఓడిపోయారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడి నుంచి ఇద్దరి మధ్య వర్గపోరు షురూ అయ్యింది.

### భారీగా కాంగ్రెస్‌ఆశావహుల లిస్ట్

**కాంగ్రెస్ పార్టీ ఆశావహుల లిస్ట్ భారీగానే ఉంది. ఇప్పటికే పీసీసీ నేత దైద రవీందర్ గ్రామాలలో, పట్టణాలలో కార్యకర్తలను కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే టికెట్ గురించి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కుమారుడు వేదాసు శ్రీధర్ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో ప్రచారం చేస్తున్నారు. నలగాటి ప్రసన్నరాజ్, కొండేటి మల్లయ్య, ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన చెరుకు సుధాకర్ భార్య చెరుకు లక్ష్మికి ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తూనే ప్రచారం చేస్తున్నారు.**

కానీ బీఆర్ఎస్ హైకమాండ్ లింగయ్యనే ప్రోత్సహించింది. కానీ ఉద్యమ నాయకుడిగా పేరున్న వీరేశంను గుర్తించి కేసీఆర్ ఈ సారి తనకే టికెట్ ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు. కానీ మళ్లీ సిట్టింగ్ లింగయ్య వైపే పార్టీ మొగ్గు చూపడంతో ఇటీవల బలప్రదర్శన చేసి రాజీనామా చేశారు. ప్రస్తుతానికైతే కాంగ్రెస్ పార్టీలో చేరతారని మాట జోరుగా ప్రచారం జరుగుతుంది. కానీ ఎంపీ కోమటిరెడ్డి వర్గీల ఒత్తిడి కారణంగా కొంచెం ఆలస్యమవుతుందని సమాచారం. ఏది ఏమైనా సరే ఎమ్మెల్యేగా పోటీ చేసేది ఖాయమని వీరేశం అంటున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీలో నకిరేకల్ అసెంబ్లీ సీటుపై ఆశపెట్టుకున్న నాయకులు చాలామంది ఉన్నారు. వీరందరిని కాదని పార్టీ హైకమాండ్ టికెట్ ఇస్తుందా? లేదా చూడాలి.

**వీరేశంకు ఫేవర్‌గా సర్వే రిపోర్టు**

కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ వ్యూహకర్తగా పనిచేసిన సునీల్ కనుగోలు సర్వే ప్రకారం వేముల వీరేశం కు టికెట్ దాదాపు ఖాయం అయిందని సమాచారం. రెండు రోజుల కింద ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన అనుచరులతో సొంత గ్రామం బ్రాహ్మణ వెల్లంలలో సమావేశం పెట్టారు. హైకమాండ్ నిర్ణయం, తదితర విషయాలను క్యాడర్‌కు ఎంపీ వివరించినట్లు సమాచారం. హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని పరోక్షంగా ఆశావహులకు చెప్పినట్లు తెలుస్తోంది.

**బీజేపీ కూడా..**

బీజేపీ విషయానికొస్తే ప్రస్తుతం బిజెపి పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పాల్వాయి రజిని కుమారి, చిట్యాల మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ లు ఉన్నారు. రవీందర్ వైపే మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మొగ్గు చూపుతున్నారు. రవీందర్ కూడా కార్యకర్తలను కలుపుకుంటూ ప్రచారం చేస్తున్నారు. బీఎస్పీ నుంచి మేడి ప్రియదర్శిని నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రచారం షురూ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల బీఫామ్ ఇచ్చే నాటికి ఎవరికి బీఫామ్ వస్తుంది? ఎవరు పోటీలో ఉంటారు అన్న విషయాలు కొద్ది రోజుల్లో తెలుస్తాయి. ఏది ఏమైనా పోటీ ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , వేముల వీరేశం మధ్యనే ఉంటుందని నియోజకవర్గం ప్రజలు చెప్పడం గమనార్హం.





# ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

- ప్రతి గడపకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించండి
- రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం
- సోషల్ మీడియా వేదికల్లో ప్రభుత్వ ప్రగతిని వివరించండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టిఎస్టిఎస్సి చైర్మన్ జగన్మోహన్ రావు
- బిఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా వర్క్ షాప్

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్ పాటిమీది జగన్మోహన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో.. బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్ పాటిమీది జగన్మోహన్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఫోన్ వినియోగం పెరిగిన ప్రస్తుత సమాజంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు అతి తక్కువ సమయంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రతిపక్షాలు చేపడుతున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియా ద్వారానే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు సోషల్ మీడియాను వాడుతున్నారని, ఇందుకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి గడపలో సంక్షేమం ప్రతి ఇంటి ముంగిట అభివృద్ధి చేపడుతూ సంక్షేమ రాజ్యాన్ని నెలకొల్పారని అన్నారు. ఈ నేపథ్యంలో చేపడుతున్న ప్రతి పనిని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవాయాల్సిన గురుతుల బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ఖాతాలు ఆక్టివేట్ చేసుకొని, పటాన్ చెరు నియోజకవర్గంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం సంక్షేమ పథకాన్ని గడపగడపకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## విశ్వశాంతి కోసం వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్ర

**పాదయాత్ర ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 16వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, టీఎస్ టీపీఎస్ చైర్మన్ మఠం బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు బసవేశ్వర్, వీరశైవ సమాజం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## పటాన్ చెరు ప్రజల దీవెనలతో పోటీ చేస్తా..

- అమ్మవార్ల ఆశీస్సులు, 'ఎన్ఎంఆర్' యువసేన మద్దతుతో ముందుకెళ్తా
- ప్రజల గుండెల్లో ఉన్నా..ప్రజలే గెలిపిస్తారు
- యువనేత నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరువిశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల దీవెనలతో పోటీ చేస్తానని 'ఎన్ఎంఆర్' యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, యువనేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని కిర్బీ కాలనీలో శ్రీశ్రీశ్రీ మైసమ్మ, పోచమ్మ తల్లి దేవాలయం మొదటి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీలం మధు ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవార్లను వేడుకున్నారు. ప్రజలు, అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తల మద్దతుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. సీట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజులు ఉండగా ఏ ఒక్కచోట కూడా సీటు కేటాయించకపోవడం దారుణమన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు, ప్రజలు తన వైపే ఉన్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా కచ్చితంగా గెలిచి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళీ, రాజ్ కుమార్, వెంకటేశ్, అశోక్, ప్రవీణ్, రాములు, బాల్ రాజ్, జనార్ధన్, వెంకటేశ్వరరావు, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లికి కార్పొరేటర్ పుష్ప పూజలు

**పటాన్ చెరువిశాలభారతి:** రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఆదివారం ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న ఎల్లమ్మ గుడిలో శ్రావణమాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతా సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎల్లమ్మ తల్లిని వెడుకున్నట్టు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు.



## రామచంద్రాపురంలో ఘనంగా శ్రావణమాస బోనాలు

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి :** శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా రామచంద్రపురంలోని బొంబాయి కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 111 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, 112 ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్, సతీష్ గౌడ్, సంగారెడ్డి మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, నవీన్ గౌడ్, కావలి నాగేష్, ప్రవీణ్ గౌడ్, గిరి, సామ్రాట్, వినోద్, పాషా, రాంచందర్ గౌడ్ పాల్గొన్నారు.



## సోషల్ మీడియా ఇంచార్జీల సమావేశంలో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా ఇన్ చార్జీల సమావేశం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవా సమితి చైర్మన్ వాటి మీది జగన్మోహన్రావు హాజరయ్యారు. బి.ఆర్.టి.యు కార్మిక నాయకులు వి.వర ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేసే పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ సంక్షిప్తంగా అర్ధమయ్యేటట్లు వివరించి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజు, చిన్న, చక్రపాణి, నరసింహ రాజు, శేఖర్, సత్యనారాయణ, నాగిరెడ్డి, శ్రీను, ధనరాజ్, సురేష్, కృష్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కాలనీలో మొక్కలు పంపిణీ చేసిన కమిషనర్ సంగారెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బిసి కాలనీలో ఆదివారము నాడు కమిషనర్ సంగారెడ్డి ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటిముందు మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, సానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బషీర్

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఐడిఏ కాలనీలో పశ్చిమబెంగాల్ నుండి జీవనోపాధి కొరకు ఆమె రోల్, సకినా కుటుంబం వచ్చారు. వీరికి 9 నెలల బాబు విపరీతమైన జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకొని కోఆప్షన్ మెంబర్ రెహనా బేగం, బి.ఆర్.ఎస్ యువ నాయకుడు బషీర్ స్పందించి మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయగా యువ నాయకులు ప్రసాద్, గంగాధర్, బి శ్రీనివాస్, ధనుంజయ్, శ్రీశైలం, నరసింహ, రామ్ నివాస్, మోహన్ రావు తదితరులు 35000 రూపాయలు జమ చేసి స్వగ్రామానికి వెళ్లేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఆ కుటుంబం వీరందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోచారంలో ఈదమ్మ మైసమ్మదేవతల విగ్రహ ప్రతిష్ట

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత మంత్రి మల్లారెడ్డి**



**ఘట్కేసర్,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారంలో గ్రామ దేవతలైన మహంకాళి ఈధమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ మహిళలు కవితకు బోనాలతో స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బంగారు బోనం మోస్తూ, ఆలయం వరకు చేరుకున్న బోనం పూర్ణకుంభం తో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి కవిత బోనం సమర్పించారు.. హెలికాప్టర్ తో పూల వర్షాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా చూసారు.. స్థానిక కౌన్సిలర్ బద్ధం మమత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్లు.బోడుప్పల్ మేయర్, కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా నల్ల పోచమ్మ తల్లి బోనాలు

- దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధు



**పటాన్ చెరువిశాలభారతి :** భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో మ్యాక్ సొసైటీ కాలనీలో గల దుర్గ మాత ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నరసింహ, కమిటీ సభ్యులు, సర్కిల్, డివిజన్ అధ్యక్షులు, మహిళ సంఘాల నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ నీ సన్మానించిన కుంబాల రాజేష్



**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి పట్టణం లో కౌన్సిలర్ బడికెల రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన చెన్నూరు ఎమ్మెల్యే విప్ బాల్క సుమన్ ని మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బందెల మురళి బెల్లంపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు భూపెల్లి రాజేశ్వర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం చక్రధర్, పట్టణ ఉపాధ్యక్షులు భూపెల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పోరేటర్ కౌడే పోచయ్య జన్మదిన వేడుకలు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మల్లారెడ్డి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు.




## రాష్ట్ర ఫుట్ బాల్ జట్టుకు ఉమ్మడి జిల్లా బాలికలు ఎంపిక

**నల్గొండ ,విశాలభారతి:** సబ్ జూనియర్ బాలికల రాష్ట్ర ఫుట్బాల్ జట్టు ప్రాబబుల్స్ కు ఉమ్మడి జిల్లాకు చెందిన బాలికలు 8 మంది ఎంపిక అయినట్లు ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్(TFA) ఆధ్వర్యంలో గజ్వేల్ లో జరగబోయే రాష్ట్ర సబ్ జూనియర్ బాలికల ఫుట్బాల్ ప్రాబబుల్స్ కోచింగ్ క్యాంప్ కు ఉమ్మడి జిల్లాకు చెందిన అక్షర, అరుణ జ్యోతి,పవిత్ర, అంజలి,రూప,అమూల్య,హేమశ్రీ నాగశ్రీ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారిణిలను అసోసియేషన్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ప్రెసిడెంట్ బండారు ప్రసాద్ సభ్యులందరూ ప్రత్యేకంగా అభినందిస్తూ కోచింగ్ క్యాంపులో మంచి ఆట తీరును ప్రదర్శించి రాష్ట్ర జట్టుకు ఎక్కువ మంది ఎంపిక కావాలని ఆకాంక్షించారు.



## కార్యకర్తలే పార్టీకి బలం

### ఎంఎల్ఏ మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**తుర్కయంజాల్, విశాలభారతి:** కార్యకర్తలే బి ఆర్ ఎస్ పార్టీకి బలం అని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎంఎల్ఏ మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులు ఆదివారం కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, 24 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి కంటి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఏ మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్ల పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిఆర్ఎస్ పార్టీకి అఖండ మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒక గోపాల్ రెడ్డి, శివరాళ్ల రమేష్, మల్లెల చరణ్, బండి కంటి శ్రీనివాస్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## కాసిపేట మండల ప్రెసిడెంట్‌గా వాసుదేవ్

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య భారత రాష్ట్ర సమితి కాసిపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామటెంకి వాసుదేవ్‌ను నియమించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామటెంకి వాసుదేవ్‌కు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకి వైస్ ఎంపీపీ విక్రమ్‌రావు కి జెడ్పిటిసి పల్లె చంద్రయ్య కి, రమణ రెడ్డి గారికి వాసుదేవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమమం లో మాజీ. జెడ్పిటిసి సత్త య్య , ఎంపిటిసి రాంచేందర్ , ఉప సర్పంచ్ తిరుపతి బారసా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 'గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** గిరిజనుల సంప్రదాయ పండగ తీజ్ వేడుకలను తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. గిరిజన సంప్రదాయ పాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు స్థానికులు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల తీజ్ పండుగ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి ప్రతీక అన్నారు. పెళ్లి కాని యువతులు ఎంతో భక్తి శ్రద్ధలతో 9 రోజులపాటు నియమ నిష్టలతో వ్రతం ఆచరిస్తారని.. ఆఖరి రోజు గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్‌కు పూజలు నిర్వహిస్తారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని మంచిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నోముల కృష్ణగౌడ్, కౌన్సిలర్లు శ్రీలత గౌతమ్‌రెడ్డి, బొక్కరవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కొర్ర రమేష్‌నాయక్, బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, అధ్యక్షుడు కిషన్ సింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రామలింగం, రాజ్ కుమార్, జేత్యా, మకట్లాల్, బద్య నాయక్, రమేష్, మోహన్, భాస్కర్, రాజు, శంకర్, భస్య నాయక్, మంగ్ల నాయక్, జానకిరామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా శ్రావణ మాస బోనాలు

### మార్మోగిన బోనాల పండుగ

**అమనగల్లు,విశాలభారతి:** ఆమనగల్లు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయము మున్సిపల్ కేంద్రంలోని గ్రామ దేవతలకు మహిళలు నీళ్లు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు..యాదవ సంఘము ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు,గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య బోనాలు, వడ్డెర సంఘము ఆధ్వర్యంలో ఈదమ్మ తల్లి బోనాలు,తోట ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలను పట్టణంలోని పురవీధుల గుండా యువతులు,మహిళలు ఊరేగింపుగా బయలుదేరారు.మేళ తాళాలు, డబ్బు నృత్యాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో పట్టణ కేంద్రంలో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.బోనాల వేడుకల్లో దేవతామూర్తుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు.బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు అమ్మవారిని సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి,గోలి శ్రీనివాస్ రెడ్డి,అమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, నల్గొండ జిల్లా విజిలెన్స్ సిఐ చరమంద రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఎస్ఐ బలరాం, సంఘ సేవకులు పాపిశెట్టి రాము వివిధ కులస్తుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ లో భారీ చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం సుదర్శన్ తాండాకు చెందిన డీవైసి యూత్ అధ్యక్షులు భూక్య సురేష్,రమేశ్,భూక్య జగన్ ఆధ్వర్యంలో 50 మంది అలాగే ముచ్కూర్ గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కూమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరినవారిలో పల్లె లింబన్న,బురెడ్డి జలంధర్,దువ్వల రవి,కొరాడి సంతు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకీకృతం అవుతున్నారని,ఇక ఏ మాత్రం ప్రజలు ఈ నిరంకుశ పాలనను భరించే స్థితిలో లేరని,కాంగ్రెస్ పార్టి ముత్యాల సునీల్ కుమార్ గెలుపు నియోజకవర్గానికి అత్యవసరమని,అందుకే కాంగ్రెస్ పార్టిలో చేరుతున్నామని చేరిన వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి,టౌన్ అధ్యక్షుడు జేజే నర్సయ్య,కుంట రమేశ్,యూత్ అధ్యక్షుడు అవినాష్,కొరాడి రాజు,పల్లె శేఖర్,సేవాలాల్, కొరాడి లింబాద్రి,రంజిత్, సంతోషం, మండల కాంగ్రెస్ పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదిద్దాం

### - పేరాల గోపి

**నాగారం మండలం,విశాలభారతి:** భవిష్యత్తులో తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీల నాయకులను నిలదీస్తామని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఈటూరు గ్రామవాసి పేరాల గోపి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ నాగారం మండలం ఈటూరు గ్రామంలో 1985 లో వంద ఇందిరమ్మ ఇళ్లతో కూడిన (ఎస్సీ కొత్త కాలనీ ఏర్పడింది). తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నిక కాబడ్డ ప్రతి నాయకుడిని కూడా కాలనీకి కమ్యూనిటీ హాల్ ని నిర్మించమని అడుగుతూనే వచ్చాం.ప్రతి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకోవడానికి నిర్మాణం చేస్తామని చెప్పారు కానీ ఓట్లు అయిపోయాక ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దాటవేశారు. ఈ దొంగ హామీలు ఇస్తూ పబ్బం గడుపుతున్నటువంటి అన్ని పార్టీల నాయకులను కాలనీ ప్రజలు ఓట్ల కొరకు కాలనీకి వచ్చే ప్రతి అభ్యర్థిని నిలదీస్తామన్నారు. అభివృద్ధి కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నమని చెపుతున్న నాయకులు బలమైన మాదిగ



సామాజిక వర్గంకి చెందిన ఉమ్మడి ప్రయోజనం అయిన కమ్యూనిటీ హాల్ ఎందుకు నిర్మాణం చేయలేకపోతున్నారో ఆలోచించుకుని సిగ్గుపడలన్నారు.రాజకీయం అంత వ్యాపారం అయిందని ఒట్లకి ముందు కోట్లు పెట్టుబడి పెడితే అంతకు పదింతలు ఎక్కువ రాబట్టాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. భవిష్యత్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు పార్లమెంటరీ ఎన్నికల వరకు రాజకీయ నాయకులను నిలదీస్తామన్నారు.

## 'మతోన్మాద పోకడలపై ప్రజలకు చైతన్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** అబ్దుల్లాపూర్‌మెట్‌లోని రాకేశ్ మాస్టర్ కళానిలయంలో రేపటి నుంచి నాలుగురోజుల పాటు రాష్ట్రస్థాయి గాయకుల శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 70మంది కళాకారులు పాల్గొని.. శిక్షణ పొందనున్నట్లు వెల్లడించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రజా సమస్యలపై పాటలు, కళారూపాలు రూపొందిస్తామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక మాంద్యం,



ప్రభుత్వాల మతోన్మాద పోకడలపై ప్రజలకు చైతన్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, పీఎన్ఎం పూర్వ నాయకులు ఆలేటి ఆటం, శివ తదితరులు పాల్గొన్నారు.



## చాత్తద వైష్ణవ ఆత్మగౌరవ భవన భూమి పూజ

### మంత్రులు మల్లారెడ్డి గంగుల కమలాకర్.

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6వ డివిజన్లో చాత్తాద శ్రీ వైష్ణవ ఆత్మగౌరవ భవనం శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, చామకూర మల్లారెడ్డి,పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనం కింద ఎకరం భూమి, కోటి రూపాయలు కేటాయించి భవనం నిర్మాణానికి సహకార అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహరావు మేడ్చల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



అశ్వాపురం వేణుమాధవ్, గౌరవ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం పెద్దలుతదితరులు పాల్గొన్నారు.



## శివాలయం పునర్నిర్మాణం

**ఉప్పల్,విశాలభారతి:** ఉప్పల్ చిలకనగర్ లో అతి పురాతన దేవాలయం అయినటువంటి శివాలయ పునఃనిర్మాణనికి గాను చిల్కానగర్ గ్రామ పెద్దల కుల సంఘాల సమక్షంలో శివాలయం లో ఆగస్టు 25 శుక్రవారం సాయంత్రం 8 గంటల సమయంలో గుడి నిర్మానానికి శంకుస్థాపన చేస్తున్నటువంటి సమాచారం గురించి శివాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ముక్తకంఠంతో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ తీర్మానం ఏమనగా గ్రామ పెద్దల అభిప్రాయం సేకరించిన గుడి పునర్నిర్మాణం చేయాలని మరియు గత 8 సంవత్సరాలుగా శివాలయ దేవస్థానం బాధ్యతలు నిర్వహిస్తున్న వారు గుడి లెక్కలు పూర్తి చేసి గ్రామ పెద్దలకు తెలుపవలసిందిగా అలాగే ప్రజలందరి సహకారంతో దేవాలయ పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.అయితే శనివారం ఊరి పెద్దలతో, కుల సంఘాలతో సంబంధం లేకుండా నా మాటే వేదమని ఎవరికీ చెప్పనవసరం లేదని, అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతు, వారి సొంత నిర్ణయాలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కావున గ్రామ పెద్దలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించారని,ప్రజలందరూ ఈ పూజ కార్యక్రమాన్ని వ్యతిరేకించి ప్రజలను, పెద్దలను పట్టించుకోకుండా భవిష్యత్తులో పీఠాధిపతులను సంప్రదించి త్వరలో గుడి నిర్మాణం ఊరి ప్రజలందరి సహకారంతో వారు ముందుండి నిర్మాణం చేస్తామని నిర్ణయించడం జరిగింది.దీనికోసం గ్రామ పెద్దలు, కుల సంఘాలు, ప్రతినిధులు, అన్ని వర్గాల నాయకులు సంతక సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్లి మోహన్ గుడి మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, మదన్, అంజయ్య గౌడ్, సూర్య, అంజయ్య, జగదీష్, రవీందర్ రెడ్డి, సంపత్, శ్రీకాంత్, పాల్వంచ విట్టల్, రవీందర్, నర్సింగరావు, కుమ్మరి సాయి, రాజు, విజయ్, సున్నం రాములు, స్వామి, వెంకట్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీజేపీ పార్టీల మాటలు కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమే

- పేద ప్రజలకు మేలు జరగాలనేది సీఎం కేసిఆర్ ఆలోచన,ఆరాటం
- స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డికి నివాళులు అర్పించిన మంత్రి వేముల,రైతు నాయకులు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు స్థలం కేటాయింపు
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి







**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పర్యటించారు.పర్యటనలో భాగంగా రైతు నాయకుడు స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడైన మంత్రి వేముల,పలువురు రైతు నాయకులు, అభిమానులతో కలిసి సురేందర్ రెడ్డి స్మృతివనంలో పుష్పాంజలి ఘటించి,విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముప్కాల్ మండలంలో ముప్కాల్ నుండి దులగుట్ట ఆది మల్లన్న గుడి వరకు బి.టి రోడ్ నిర్మాణం(1.15కోట్లు వ్యయం),ముప్కాల్ నుండి పెద్దవాగు ఆర్అండ్బి రోడ్ వరకు వయా కొత్తపల్లి మీదుగా సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్ గా మార్చుట (3కోట్ల 85లక్షల వ్యయం),ముప్కాల్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్,డ్రైన్స్ నిర్మాణం (2కోట్ల 10లక్షల వ్యయం),మంత్రి దత్తత గ్రామమైన కొత్తపల్లి లో హెల్త్ సబ్ సెంటర్ 22 లక్షల వ్యయం,గురడికాపు కమ్యూనిటీ హాల్ కోసం 10లక్షల వ్యయం,గ్రామ పంచాయతీ నూతన భవనం 20లక్షల వ్యయంతో కూడిన శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు పనికి వచ్చే పనులు చేసి,వారికి మేలు చేయాలనేది సీఎం కేసిఆర్ ఆలోచన,ఆరాటమైతే, కేవలం ఎలక్షన్లో లబ్ది కోసమే కాంగ్రెస్,బీజేపీలు ఆరాటం ,ఆతృత చూపుతున్నాయని మంత్రి వేముల మండిపడ్డారు.ముఖ్యమంత్రి కేసిఆర్ కంటే ముందు 10 ఏళ్లు అధికారంలో ఉన్నది కాంగ్రెసే కదా అప్పుడు ఎందుకు ఇయ్యలేదు 4వేల పెన్షన్, రైతు బంధు,రైతు భీమా,కళ్యాణ లక్ష్మి,24 గంటల ఉచిత కరెంట్ అని మంత్రి నిలదీశారు.అప్పుడు ఇవ్వని వారు ఇప్పుడు ఇస్తామంటే యెట్లా నమ్ముతామన్నారు. ఇప్పుడు 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ మాటలు అన్ని అబద్ధాలే అని ఎద్దేవా చేసారు.పసుపు బోర్డు తెస్తానని రైతులను మోసం చేసిన అరవింద్ ఏం మొహం పెట్టుకొని ప్రజల్లోకి వస్తాడని నిలదీశారు. వయస్సు చూడకుండా,ఆడ వారు అని కనీస మర్యాద లేకుండ నోటికొచ్చినట్టు తిడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.అట్లాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని హితవు పలికారు. ప్రతి మూడు నాలుగు గ్రామాలకు డాక్టర్ తో కూడిన హాస్పిటల్ ఏర్పాటు చేస్తున్నామని,ఇది ఎవరు అడిగింది కాదని తామే ప్రజల ప్రయోజనాలు,ఆరోగ్య రీత్యా నూతన భవనం కడుతున్నమని వివరించారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు తాను కోట్ల రూపాయలతో హాస్పిటల్ ఖర్చులు,మెరుగైన వైద్యం అందిస్తున్నానని,ఎంపి అరవింద్ ప్రధాన మంత్రి సహాయ నిధి నుండి ఏమీ చేశాడని నిలదీశారు.ఒక్క కొత్తపల్లి గ్రామంలోనే 70 మందికి 30లక్షల రూపాయలు అందజేశానని మంత్రి చెప్పారు.మోసపు హామీలతో ఇక్కడి ప్రజల ఓట్లు దండుకున్న ఎంపీ అరవింద్ ఈ ఊరిలో ఒక్కరికైన సహాయం అందించిండా అని ప్రశ్నించారు. బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న నన్ను 9 ఏళ్లుగా విమర్శించని బాల్కొండ కాంగ్రెస్,బీజేపీ నేతలు 2నెలలుగా ఎందుకు బురద జల్లుతున్నరో ప్రజలే ఆలోచన చేయాలని కోరారు .అనంతరం వేల్పూర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పసుపు ఆధారిత పరిశ్రమ ఏర్పాటు కోసం వేల్పూర్ స్పైస్ పార్క్ లో కేటాయించాల్సిన స్థలాన్ని పరిశీలించి,ఎకరం స్థలం కేటాయిస్తూ మార్కింగ్ చేయాలని ఆర్డీఓ వినోద్,వేల్పూర్ తహసీల్దార్ ను మంత్రి ఆదేశించారు. స్థలం కేటాయింపుపై అధికారులకు ఆదేశాలు ఇచ్చినందుకు మహిళా సమాఖ్య సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటపాటి నర్సింహనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, రైతులు, కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమరులకు మోసం..

**ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం..**

**ముషీరాబాద్,విశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ లో బతుకులు బాగుపడతాయని ఉద్దేశంతోనే ఉద్యమం చేశామని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ఇంకోలాగా పరిస్థితులు మారిపోయాయన్నారు. ఒక కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని, 9 సంవత్సరాలుగా ఉద్యమ అమరుల కుటుంబాలను పట్టించుకోకుండా మోసం చేశారని విమర్శించారు. అమరులను కలిసే పరిస్థితి కేసీఆర్కు లేదన్నారు. ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర నాయకులు నన్ను పక్కకి తప్పుకోమని అనేక సార్లు కోరారు. కానీ నేను కవచం లో ఉంటా తప్ప తప్పుకునే ప్రసక్తి లేదని ఆంధ్ర నాయకులకు తేల్చి చెప్పానని చెప్పారు. ఎమ్మెల్యేలు ఎంపీ పదవుల కోసం మేము తెలంగాణ ఉద్యమంలో పాల్గొన లేదని, తెలంగాణ ఆకాంక్ష కోసమే పోరాడమని చెప్పారు. కానీ ఒక్కరి వల్లనే తెలంగాణ రాలేదని.. మేము చేయబట్టే తెలంగాణ వచ్చిందని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. గద్దర్ చెప్పినట్టు ఓటుతోనే సమాధానం చెప్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఎవరి తెస్తే వారికి అండగా ఉంటామని అందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఓయూ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బిఆర్ఎస్ పథకాలు అన్ని గులాబీలకే

- పేదోన్ని కొట్టి పెద్దలకు పెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.
- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పేదల బ్రతుకుల్లో వెలుగులు తెస్తుంది.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.

**షాద్ నగర్,విశాలభారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశ పెడుతున్న పథకాలు అర్హులకు కాకుండా బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకే దక్కుతున్నవని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదోన్ని కొట్టి పెద్దలకు దోచిపెడుతున్నాయని, త్వరలోనే పేదల పార్టీ అయిన కాంగ్రెస్ అధికారంలోకి రానుందని ఇక మన కష్టాలు తీరనున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో జిల్లేడు గ్రామంలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతనంగా తీసుకువచ్చిన నినాదం తరిమికొడదాం తిరగబడదాం వాల్ పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్న బీఆర్ఎస్ పార్టీని, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని బిజెపి పార్టీలను రాష్ట్రంలో లేకుండా తరిమికొడదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తున్న డిక్లరేషన్లతో రాష్ట్రప్రభుత్వంకు భయం చుట్టుకుందని ఆయన అన్నారు. నాడు గ్రామాల సంక్షేమం కోసం పని చేసిన కాంగ్రెస్ పార్టీని నేడు గ్రామాల్లో ప్రజలు గుర్తు చేస్తున్నారంటే కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు,అందించిన లాభాలే ఇందుకు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్, బికం శశిధర్, ఎల్లేశ్వర్, సత్తయ్య, ఎల్ రెడ్డి, బాలయ్య, ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, జితేందర్ రెడ్డి, సలీం, నర్సింలు, శేఖర్, వెంకటనరసింహారెడ్డి, దామోదర్, ఖలీల్, వెంకట్ రాములు, శ్రీనివాస్, కాస్లాబాద్ పాపయ్య, మల్లేష్, పిట్టే వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, అన్వర్, భాస్కర్, జక్క నిరవి, సురేందర్, చందు నాయక్ తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.





## అభ్యర్థిని మార్చాలని తీర్మానం

- నియోజకవర్గంలో గులాబీ పార్టీ జెండా ఎగరాలంటే అభ్యర్థిని మార్చాల్సిందే
- కడ్తాల్ మండలంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

**ఆమనగల్లు,విశాలభారతి:** కల్వకుర్తి నియోజకవర్గంలో మరొకసారి బిఆర్ఎస్ జెండా ఎగరాలంటే బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలని తెలంగాణ ఉద్యమకారుడు, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బాలాజీ సింగ్ హాజరై మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరడంతో పార్టీ అభ్యర్థి గెలుపుకు అందరమూ సమిష్టి కృషితో పనిచేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ ఏకపక్ష నిర్ణయాలతో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను నాయకులను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన ఉద్యమకారులకు సముచిత న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని, తన అనుచర వర్గానికి వివిధ పదవులను కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకొని పార్టీ అభ్యర్థిని మార్చాలని,లేనిచో కార్యకర్తల ఒత్తిడి మేరకు ఏ నిర్ణయం అయిన తీసుకుంటామని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కప్లి మొత్య నాయక్,హన్మ నాయక్, జహంగీర్ అలీ, యాదగిరి రెడ్డి భాస్కర్ రెడ్డి,గాజుల శ్రీను,వేణుగోపాల్,బీష్మ చారి,యాదగిరి,నరేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు



## ఓటు హక్కు ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**ఆమనగల్లు,విశాలభారతి:** ఓటు హక్కు ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిసిసి అధికార ప్రతినిధి, ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కడ్తాల్ మండల కేంద్రం లోని కడ్తాల్ గ్రామంలోని గ్రామ బూత్ లెవెల్ అధికారులు ఓటు నమోదు, మార్పులు చేర్పుల నమోదు గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఓటర్ నమోదు ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులుఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27 తేదీలలో మరియు వచ్చె నెల 2వ, 3వ తేదీన అన్నీ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. రెండు రోజులు బూత్ లెవెల్ అధికారులు సంబంధించిన గ్రామాల్లో ఓటర్ జాబితాలతో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్ జాబితాలో సరిచూచుకొని మార్పులు చేర్పులు ఉన్నచో సంబందించిన అధికారికి దరఖాస్తు ఇవ్వవలసినదిగా తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛమైన ఓటర్ జాబితా తయారుకు సహకరించగలరని కోరారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్ వి ఎస్ పి పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన యువకులకు ఫారమ్6 పత్రాలు అందించి ఓటు నమోదు చేయించుకుందుకు చర్యలు తీసుకున్నారు.ఈ నాలుగు రోజులలే కాకుండా మరిన్ని తేదీలలో బూతుస్థాయి అధికారులందరూ పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామాల్లో పెండింగులో ఉన్న ఫారం6, 7, 8 త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జంగీర్ బాబా, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యామ రాజేష్, భాను కిరణ్, బోసు రవి, విజయ్ రాథోడ్, శ్రీకాంత్, మహేష్, నరేష్, బూత్ లెవల్ అధికారులు మంగమ్మ, భాగ్యలక్ష్మి లావణ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నియమితులైన కిషన్ మోర్చా అధ్యక్షులు

**బాల్కొండ,విశాలభారతి:** బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వారికి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం కిషన్ మోర్చా అధ్యక్షుడుగా పూరణిపేట్ గ్రామానికి చెందిన తోట గంగాధర్,భీమ్గల్ టౌన్ కిషన్ మోర్చా అధ్యక్షుడుగా నీలం చిన్న గంగాధర్ లకు జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి రైతు అధ్యక్షుడిగా నియమించినందుకు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,నూతుల శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర్ నర్సయ్య,సంధ్యారాజు,గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎంఎల్ఎ మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులో బిఆర్ఎస్ అధ్యక్షులు నల్లవెల్లి కార్తీక్ కుమార్ అధ్యక్ష తన వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వార్డు ముఖ్య కార్యకర్తల 3వ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పరిశీలకుడిగా దండుమైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివార్డులో పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంఎల్ఎ మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషివల్లేనే తుర్కయంజాల్ మున్సి పాలిటీతో పాటు 10వ వార్డులో ప్రతికాలనీలో అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు పరిధిలోని ఉన్న ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తానని వార్డు అధ్యక్షులు కార్తీక్ తెలిపారు. కార్యక్రమంలో పరిశీలి కులు పిఎసిఎస్ డైరెక్టర్ దేవదాసు రవి, వార్డు మెంబర్ కాకి లింగం, గల్లయ్య,తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, కొమ్మని దయానంద్, చెక్క బాల్ నర్సింహా, చెక్క మల్లయ్య, మెత్తరి అశోక్, చెక్క సుధాకర్,చెవుల నరేందర్, తావుల జగన్,చెక్క నర్సింహా,గుడ్ల రాజు, చెక్క రఘు,రవీందర్, రాము,10వ వార్డు జనరల్ సెక్రటరీ ధర్మ కన్నా, యూత్ అధ్యక్షులు బబ్లు, యువజన అధ్యక్షులు శ్రవణ్, చెవుల వినోద్, శివ గణేష్, నాని, శివకుమార్, వేణు, లడ్డు, బలరాం, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## దాసరి జెస్సిక ను అభినందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి కాల్ టాక్స్ కు చెందిన దాసరి జయ కుమార్తె చిన్ననాటి నుంచి పేదరికం అనుభవిస్తూ పదో తరగతి వరకు బెల్లంపల్లి సెంటిమేరీ స్కూల్లో చదివింది. ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో అభ్యసించి 98.6% మార్కులు రావడంతో సౌత్ అమెరికా టెక్ల యూనివర్సిటీలో ఇంటర్వ్యూ ఆహ్వానించగా జెస్సికా వెళ్లి ఇంటర్వ్యూలో పాల్గొని యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది.2017 అమెరికాకి వెళ్లిన జస్సికా కరోనా సమయంలో అమెరికా ప్రభుత్వం మీ దేశానికి వెళ్ళమని చెప్పగా భారత దేశానికి రాకపోగా చదువు మీద ఉన్నటువంటి మక్కువతో అక్కడి వారందరినీ బ్రిటిష్ ప్రభుత్వం బంకర్లో దాసిన ఆ బంకర్ లోనే ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా బ్రెడ్ ప్యాకెట్లు తింటూ ఆకలిని జయించి చదువు మీద ఉన్న మక్కువతో ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా సాధించింది అదే యూనివర్సిటీ లోనే. ఎఫ్ ఎం జీ లో ప్రథమ ర్యాంకు సాధించింది పట్టుదలతో అదే యూనివర్సిటీలో గ్రీన్స్ అవార్డు సాధించింది జెస్సికా లాంటి విద్యార్థిని బెల్లంపల్లికె గర్వకారణం అని ఎమ్మెల్యే దుర్గంచిన్నయ్య ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధికార ప్రతినిధి కాసర్ల యాదగిరి పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ఆమనగల్లు,విశాలభారతి:** కడ్తాల్ మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో మూడు రోజుల క్రితం ఆమంచ లింగం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యువజన సంఘము సభ్యులు బాధిత కుటుంబ సభ్యులని పరామర్శించి సంఘము తరపున రూ. 5వేలు ఆర్థికసాయం అందించారు.

# హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి..
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..
- మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్..



**నర్సింహులపేటవిశాలభారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు ఓటమి తప్పదని మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని పెద్దనాగరం స్టేజీ ఫంక్షన్ హాల్లో పరకాల నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు వెయ్యి మంది లీడర్లు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశరన్నారు. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనలో సీఎం కేసీఆర్ బీసీలను,మహిళలను చిన్నచూపు చూసారన్నారు.కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెప్పి రెండుసార్లు గద్దెనెక్కరని ఈసారి గద్దెదింపడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లేనని,దేశంలో బీజేపీ 18 రాష్ట్రల్లో అధికారంలో ఉందని మోదీ సారథ్యం లో మరోమారు ప్రభుత్వం ఏర్పాటు కానుందన్నారు.ప్రజలు మార్పును కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం పడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రధాని మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పబ్లిక్ బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని ఆదిశగానే కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగురు భిక్షపతి, ప్రముఖ డాక్టర్ పగడాల కాళిప్రసాద్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, హనుమకొండ జిల్లా ఇన్చార్జి మురళీధర్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం ,జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కోశాధికారి పగడాల రాజ్ కుమార్, రాజయ్య యాదవ్, దుబాస్ వెంకటరెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దివాకర్, ఎస్ఆర్ఎస్పి మాజీ చైర్మన్ రవీందర్,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ లీడర్లు

- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ లీడర్లు భూమండ్ల వెంకన్న, కర్రె స్వామి, జోగు భద్రయ్య, భూమండ్ల ఐలయ్య, జోగు మహేందర్, జోగు పరుశరాములు, కత్తుల సందీప్,తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ లో చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం ఇస్తామని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలన్నారు.

**నూతన వస్త్రాలంకారణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

మండలం, చిన్నమదుర్ గ్రామ మాజీ సర్పంచ్ మేడ సునీత సోమనర్సయ్య కూతురి నూతన వస్త్రాలంకారణ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు.
చిన్నారి సాహితీని ఆశీర్వదించారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,యువజన నాయకుడు వంగ అర్జున్, మైదం జోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ఆమనగల్లు ఎస్సై బలరాం**

**అమనగల్లు,విశాలభారతి:** గ్రామ దేవతల పండుగలను సామూహికంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమనగలు ఎస్సై బలరాం కోరారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ దేవత బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ఎస్సై బలరాం నాయక్, సంఘ సేవకులు శ్వేతా పాపిశెట్టి రాము, విజిలెన్స్ సీఐ చలమంద రాజు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, ముక్కెరి కృష్ణయ్య, అధ్యక్షులు జనిగేల గిరి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బైకని అశోక్,పెద్ద శీను కోశాధికారి వెంకట్ యాదవ్, ప్రవీణ్ కార్యదర్శులు బైకని నరసింహ పర్వతాలు,ముక్కెరి పర్వతాలు,సముద్రాల వెంకటేష్,టిల్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సేజల్ లైంగిక ఆరోపణపై తగిన చర్యలు తీసుకోవాలి

**నియోజకవర్గ సమస్యలపై అఖిలపక్ష సమావేశం**

**విశాలభారతి,బెల్లంపల్లి**: బెల్లంపల్లి తిలక్ స్టేడియం ముందుగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిడిపి,సీపీఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ,ఎంసిపిఐ(యు),సీపీఐ(ఏం ఎల్ ) రెడ్ స్టార్,ఎన్సిపి మరియు విద్యార్థి సంఘాల నాయకులు, అయా పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో బెల్లంపల్లి పట్టణ,నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి,మంచినీరు,డ్రైనేజీ,రోడ్,లు, ఈ మధ్యకాలంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు,బీసీ,మైనారిటీ, రుణాలు,తదితర పథకాలు అర్హులకు అందని వైనం,పట్టాల సమస్య,ధరణి,లాంటి అనేక సమస్యల పై అఖిల పక్షం చర్చించింది.నియోజకవర్గ శాసనసభ సభ్యుని పై సేజల్ అనే అమ్మాయి లైంగిక ఆరోపణన,ఉదాసీన ప్రభుత్వ వైఖరిపై అఖిల పక్ష సమావేశం తీవ్రంగా గర్హించింది.సత్వరమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సుమోటో కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్ని ప్రజా సంఘాలు,పార్టీలు,విద్యార్థి,కుల,మహిళా, అందరినీ కలుపుకొని సమా వేశం నిర్వహించి కమిటీ ఏర్పాటుచేసి, కార్యాచరణ ప్రకటించటం జరుగుతుంది.కావున అన్నిపార్టిలు,ప్రజా సంఘాలు,విద్యార్థి,కులసంఘాలు,యువజన,మహిళా సంఘాలు అందరూ పాల్గొనాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, సబ్బని. కృష్ణ,ఎండీ.చాంద్ పాషా,గోగర్ల.శంకర్ మద్దెల. శ్రీనివాస్,విద్యార్థి సంఘం నాయకులు అల్లి.సాగర్,వెంకటేష్,ప్రశాంత్,శ్రీనివాస్,లక్ష్మి ,హాసన్,తదితరులు పాల్గొని మాట్లాడారు.



## బెల్లంపల్లి డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**విశాలభారతి,బెల్లంపల్లి:** నేన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని నేన్నెలా గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజ్ కుమార్ గౌడ్, సిఐ బెల్లంపల్లి రూరల్ ఆధ్వర్యంలో, నేన్నెల్ ఎస్సై శ్యామ్ పటేల్ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది మొత్తం 20 మంది పాల్గొన్నారు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంసోదాలు నిర్వహించి ఏలాంటి పత్రాలు లేని 45 బైకులను, 4 ఆటోలను స్వాధీనం చేసుకొని అనంతరం పరిశీలించి రిలీజ్ చేయడమైనది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ గారు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడమే పోలీసు వారు ధ్యేయమని, ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని అలాగే సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలని, ఒకవేళ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మరియు రాబోయే ఎలక్షన్స్ లో ఎవరైనా అసాంఘిక శక్తులు అలజడి సృష్టించే అవకాశం ఉంటే పోలీసు వారికి తెలియజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నేన్నేల్ ఎస్సై శ్యాం పటేల్ బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ రవికుమార్, తాళ్ల గురజాల ఎస్సై నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్కడ చూసినా గుంతల రోడ్లు, డ్రైనేజీ కలుషిత నీటి సమస్య

**ముంబై బిజెపి ఎమ్మెల్యే పరాగ్ అల్వాని**

**తార్నాక,విశాల భారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా డ్రైనేజీ, కలుషిత నీరు, రోడ్ల సమస్యలు దర్శనమిస్తున్నాయని ముంబాయి ఎమ్మెల్యే పరాగ్ అల్వాని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ నియోజక వర్గం బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన విస్తృత స్థాయి సమావేశం ఆదివారం తార్నాక లోని మర్రి కృష్ణారెడ్డి హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరాగ్ అల్వాని హాజరై మాట్లాడుతూ నియోజక వర్గం ముఖ్యనాయకులతో సమావేశం అయి రానున్న ఎన్నికల కోసం చేయవలసిన దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో తాము 5 డి విజన్లలో తిరిగామని ఎక్కడ చూసినా స్థానిక సమస్యలే దర్శనమిస్తున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమకారులను సీఎం కేసీఆర్ విస్తరించారని ఉద్యమకారులను లాఠీలతో కొట్టించిన వారిని మంత్రులను చేశారని ఆరోపించారు.ఉద్యమంలో ఉన్నవారికి పదవులు దక్కలేదన్నారు.తాము నియోజక వర్గంలో పర్యటించి మాజీ కార్పోరేటర్లు, సంక్షేమ సంఘాలు, డాక్టర్లు, న్యాయవాదులతో పాటు వివిధ సంఘాలతో విస్తృతంగా కలిసి వారితో మాట్లాడామని అభివృద్ధి చేస్తున్న బిజేపీకి మద్దతు పలుకాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. బిజేపీ సికింద్రాబాద్ నియోజక వర్గం అధికార ప్రతినిధి శారదా మల్లేష్ మాట్లాడుతూ ప్రజలు బిజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, బండ కార్తిక రెడ్డి, ఆదం విజయకుమార్, ప్రభు గుప్తా, కనకట్ల హరి, మల్లేష్, మల్లికంటి వీరన్న, పోచయ్య యాదవ్, ఉపేందర్ యాదవ్, ప్రకాష్ గౌడ్, సుక్క గణేష్ ముదిరాజ్,గర్ష మోహన్, ప్రమోద్, వెంకటేష్ గౌడ్, నాగేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించాలి

**జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ**

**ముషీరాబాద్,విశాల భారతి:** 317 నాన్ స్పౌజ్ బాధితుల ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాకు కేటాయించాలని 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ డిమాండ్ చేసింది. స్థానికత ఆధారంగా బాధితులను సర్దుబాటు చేయాలని కోరింది. ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జేఏసీ ఆధ్వర్యంలో టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మనోవేదన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విజయ్ కుమార్, దత్తాద్రి, నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి.. ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేని నాన్ స్పౌజ్ ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే 20 నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉద్యోగం చేస్తూ మానసిక శోభ అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నిమిత్తం జిల్లాలు దాటి చాలా కిలోమీటర్లు ప్రయాణం చేయడం వల్ల ఆర్థికపరంగా ఆరోగ్యపరంగా సమస్యలు ఎదురవుతున్నాయని మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.స్థానిక జిల్లాలలో ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని వాటిలో స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికా, కృష్ణవేణి, జెస్సీ, చాముండేశ్వరి, సాయి భగవత్, పృధ్వీరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మధ్య పెడుతున్న పాలకులు

**బామ్ సేఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్ జాదవ్..**



**హైదరాబాద్,విశాల భారతి:** భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా పాలకులు గత 70 సంవత్సరాలుగా అగ్రకుల మనువాద దోపిడీ పాలకులు ప్రజలను మధ్య పెడుతున్నారని బామ్ సేఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్ జాదవ్ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బామ్ సేఫ్ రాష్ట్రీయ మూల నివాసి సంఘ్ ఆధ్వర్యంలో పదవ తెలంగాణ రాష్ట్ర సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్ జాదవ్, ప్రొఫెసర్ మురళి మనోహర్ రావు, దళిత సేన నేషనల్ చైర్మన్ జె బి రాజు, సయ్యద్ మక్సుద్ అహ్మద్, బట్టి చెన్నయ్య, డాక్టర్ కుమార్ హాజరై మాట్లాడారు. బీసీల జనగణ చేయకుండా బీసీల అభివృద్ధికి పథకాలను ఏ ప్రతిపాదికన ప్రణాళికలు రూపొందిస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో హక్కుగా కాకుండా బిక్షం వేస్తూ పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈవీఎం మిషన్లతో ఓట్లను మళ్లించుకుంటూ అధికారంలోకి వస్తున్నందున ఈవీఎంలను రద్దుచేసి బ్యాలెట్ పద్ధతి నా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని స్వేచ్ఛ సమానత్వాల హక్కులను కాల రాస్తున్నారని పూలే అంబేద్కర్ సిద్ధాంత భూమికతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆంసోల్ లక్ష్మణ్, ప్రసాద్ గౌడ్, పి శంకర్, దాసు రామ్5 నాయక్, వలిగి ప్రభాకర్, కీర్తన పాల్గొన్నారు.



## సకలజనుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:**పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సకలజనుల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలోని జి.ఎం పటేల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లేడ్ చౌదరిగూడ మండలం, కొందుర్గు మండలం కి చెందిన 69మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పంపిణీ చేశారు. అంతకు ముందు తిర్మల్ దేవునిపల్లి నుండి తంగెళ్లపల్లి గ్రామానికి రూ. 64 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం తంగెళ్లపల్లి గ్రామంలో 22 లక్షలతో నిర్మించిన రైతు వేదికను ఆయన ప్రారంభించారు. అలాగే మండలకేంద్రంలో రూ. 30 లక్షలతో సి.సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ పై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ లు తమ పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి ఎందుకు చేయడం లేదని, సమైక్య రాష్ట్రంలో కనీసం అభివృద్ధికి నోచుకోని తెలంగాణ ప్రాంతం కేసీఆర్ సుపరిపాలనలో మారుమూల పల్లెలు కూడా అభివృద్ధి పథంలో దూసుకుపోతూ దేశానికే ఆదర్శంగా మారిందన్నారు.
కార్యక్రమంలో కొందుర్గు ఎంపీపీ పోతురాజు జంగయ్య, చౌదరిగూడెం జడ్పీటీసీ బంగారు స్వరూపరాములు, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



## ఎన్ని అడ్డంకులు సృష్టించిన పివిఆర్ ట్రస్టు సేవకార్యక్రమాలు ఆగవు

- బీఆర్ఎస్ నాయకులు అణిచివేత ధోరణి మానుకోవాలి.
- పివిఆర్ ట్రస్టు చైర్మన్,బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని,ఎన్ని అడ్డంకులు సృష్టించిన పివిఆర్ ట్రస్టు సేవకార్యక్రమాలు ఆగవని పివిఆర్ ట్రస్టు చైర్మన్,బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలపరిధిలోని లేమామిడి, భదునంపల్లి, లింగంధన, తొమ్మిదిరేకుల, కాకునూర్, సుందరాపూర్ గ్రామాలలో ఆదివారం పివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు విష్ణు అన్న కానుక చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువైపోయాయని ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు అణిచివేత ధోరణి మానుకోవాలని సూచించారు. ప్రజలు రాబోవు ఎన్నికలలో ఓటు ద్వారా బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ట్రస్టు ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఓర్వలేక నాపై అక్రమ కేసులు బనాయించడం బిఆర్ఎస్ నేతలకే చెల్లుతుందన్నారు. షాద్నగర్ నియోజకవర్గంలో లక్ష 5వేల చీరలను లక్ష్యంగా పెట్టుకొని ఆడపడుచులకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. 9,100 మంది యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేసినట్లు ఆయన వివరించారు. నియోజవర్గంలో మార్పు రావాలని సంకల్పంతో సెప్టెంబర్ 7 నుంచి నియోజకవర్గంలోని చౌదరిగూడ మండలం నుంచి కేశంపేట మండలం వరకు పదివేల మందితో పది రోజులపాటు పాదయాత్ర చేస్తామని ఆయన వివరించారు. ఈ పాదయాత్రలో యువత, మహిళలు పెద్దఎత్తున భాగస్వాములై ముందుకు సాగుతారని ఆయన వివరించారు.ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు పసుల నరసింహులు యాదవ్, నాయకులు సిల్వేరు లింగయ్య, భవనం కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముంబై ఎమ్మెల్యే పరాగ్ అల్వాను ఘనంగా సత్కారం

**సీతాఫల్మండి,విశాల భారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో 8 రోజులపాటు విస్తృతంగా పర్యటించిన ముంబై బిజెపి ఎమ్మెల్యే పరాగ్ అల్వాను బిజెపి సీతాఫల్మండి అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు తోటి నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం మర్రి కృష్ణారెడ్డి హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అంబాల రాజేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు. పరాగ్ అల్వాని తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చారని పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**వాజేడు, విశాల భారతి:** ములుగు జిల్లా వాజేడులో ఓ వ్యక్తి నీట మునిగి చనిపోయాడు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన మడే జానకయ్య (53) మేడికుంట వాగులో చేపల వేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. జానకయ్య మృతదేహాన్ని గ్రామస్తులు వెలికి తీశారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలున్నారు. కుటుంబ పెద్దదిక్కు చనిపోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

**నకిరేకల్ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**చిట్యాల, విశాల భారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలమండలం గుండ్రాంపల్లి గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన 100 మంది మహిళలు చిట్యాల మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బోయ లక్ష్మి దేవమ్మ, వలిగొండ పార్వతమ్మ, గుస్సా అంజమ్మ, రేడపాక భారతమ్మ, కళమ్మ అండాలు, మమతా, బోయ దేవిక, రమణ, జిల్లా మరుయమ్మ, కవిత తదితరులు ఉన్నారు.

## జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి




**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేశ్**

**మహబూబాబాద్ డోర్నకల్, విశాల భారతి :** ఏఐఎస్ఎఫ్ మహబుబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డోర్నకల్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేశ్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో 30 ఏండ్లుగా పరిపాలిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో వేలాది మంది గిరిజన బిడ్డలు ఇంటర్మీడియట్ ఆపై చదువులకు ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీ విద్యను అభ్యసించే స్థోమత లేని విద్యార్థులు వారి చదువును మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఈ డోర్నకల్ నియోజకవర్గంలో ఏర్పడిందన్నారు. ఏఐఎస్ఎఫ్ గా పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు డోర్నకల్ మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు. గిరిజన ఎమ్మెల్యే అయిన రెడ్యానాయక్ 30 ఏండ్ల పరిపాలనలో ఒక్క జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలేకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఈ ప్రాంత గిరిజన విద్యార్థులను దృష్టిలో పెట్టుకోని జూనియర్ కాలేజీ శాంక్షన్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ సాయి, ప్రకాష్, వంశి, అనిల్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు చంద్రయ్య మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి**

**నడిగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివంది చంద్రయ్య మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో జరిగిన శివంది చంద్రయ్య దశ దిన కర్మలో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన నీతి నిజాయిలతో పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. ఆమె వెంట రాష్ట్ర కార్యదర్శి చింతల కుంట లక్ష్మీనారాయణ రెడ్డి,నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్క్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు అవుదొడ్డి ధనమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు రవి, వీరబాబు, నరేష్, శ్రీరామ్, మహేష్, వంశీ, శ్రీకాంత్, విజయ్, శ్రీను, తదితరులు ఉన్నారు.



## ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** పీసీసీ ప్రెసిడెంట్ ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం గారి ఆదేశాల మేరకు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల దళిత డిక్లరేషన్ ప్రతులను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. హాజరైన పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అణిచివేయబడ్డ దళిత జాతికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇందులో పేర్కొన్న పథకాలను కార్యక్రమాలను దళిత గిరిజన ఊర్లలో బస్తీలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కొండపురం గణేష్, జిల్లా నాయకులు చుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల గురుగుల రఘుబాబు, ఎండి రఫియిద్దిన్ ఘోరి, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల ప్రదీప్, జిట్టా మల్లారెడ్డి, ఎర్ర మహేష్, పల్లేపాటి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు



## బొడ్రాయి పండుగలో రవికుమార్ పూజలు

**భువనగిరి టౌన్, విశాల భారతి:** తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ మాజీ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ ఎంపీటీసీ జిన్న మల్లేష్, మాజీ కాంగ్రెస్ సర్పంచ్ రావుల నందు, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు బిచ్చాల ఎల్లేష్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తొటకూరి పాండు, సీనియర్ నాయకులు ఏనుగు దర్మారెడ్డి, బెల్లి చంద్రశేఖర్, తుమ్మేటి వెంకటేష్, బండారి పోచయ్య, నాగపురి బాలరాజు, బండారి సుదాకర్ మరియు తిమ్మాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీగా యువకుల చేరిక

**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో పట్టన కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో భద్రచలంలోని వివిధ పార్టీల నుంచి యువత భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బలబధ్రి మణికంఠ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో 100 యువకులు చేరారు. కాంగ్రెస్పార్టీలో చేరుతున్న యువకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్ లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాబోతుందని,ఈ పిట్టలదొర కేసీఆర్ మాటలను నమ్మటానికి ప్రజలు సిద్ధంగా లేరని, ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాలను చూసి తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజానికం విసిగిపోయింది. అనేక మోసపూరిత హామీల తోటి తెలంగాణ ప్రజానీకాన్ని పచ్చి మోసం చేసిన కేసీఆర్ ని గద్దెదించేందుకు యువత నడుం బిగించాలన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పులిగుండాల సర్పంచ్ సోడే చలపతి, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, సరెళ్ళ వెంకటేష్, మణికంఠ,శ్యామ్, నాగరాజు అరవింద్, సురేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, కళ్యాణి, రూప, మద్దేటి జయ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఆశావర్కర్ల సన్మానం

**మఠంపల్లి , విశాల భారతి :** ఇటీవల సీఎం కేసీఆర్ మూడోసారి హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా శానంపూడి సైదిరెడ్డి ప్రకటించిన సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం హుజూర్ నగర్, నేరేడుచర్ల, మఠంపల్లి ఆశా వర్కర్లు, మెప్మా, ఆర్పీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వపరంగా అందించే గృహలక్ష్మి పథకంలో లబ్ధి చేకూర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలక్షన్ సమయంలో ఆశాలు, మెప్మాలు, ఆర్పీల కృషి ఎలకట్టలేనిదని తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.



## కంఠమహేశ్వరుడికి రామాంజనేయగౌడ్ పూజలు

**భువనగిరి టౌన్ , విశాల భారతి :** భువనగిరి మండలం తాజ్ పుర్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ కంఠమహేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ సర్పంచ్ ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, గుండ్లపల్లి కృష్ణ గౌడ్, బొమ్మరపు రామకృష్ణ, కోట మధు, కొంపల్లి శేఖర్ గౌడ్, ఓరుగంటి బాలకృష్ణగౌడ్, బొమ్మరపు బాలరాజు, ఓరుగంటి మల్లేష్, గుల్లని జంగయ్య, ఓరుగంటి కృష్ణగౌడ్, షేక్ కరీం, ఓరుగంటి యోగేందర్ గౌడ్, కొంపల్లి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సొంత మండలాన్ని పట్టించుకోని 'రేగ'

**కరకగూడెం, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తన సొంత మండలమైన కరకగూడెం లోని సమస్యలను పట్టించుకోలేని గొప్ప నాయకుడు అన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరకగూడెం, చిరుమళ్ల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జిని ఆదివారం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దమ్మున్న నాయకుడు అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావు సొంత మండల ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితులో లేరన్నారు. వరదలు వచ్చి దెబ్బతిన ప్రధాన రహదారిలోని కరకగూడెం, చిరుమల్ల గ్రామాల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి ఇరువైపులా తెగిపోయి నెల రోజులుగా రాకపోకలు ఆగిపోయిన ఇప్పటివరకు దీనికి అతిగతి లేదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ప్రధాన రహదారిపై ఆధారపడి ఉన్న రెండు గ్రామపంచాయతీలలోని సుమారు 8 గ్రామాల ప్రజలు, రైతులు,విద్యార్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్న కనీసం తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం చేసే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెగిపోయినటువంటి బ్రిడ్జిలను,రోడ్లను మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే రేగ కాంతారావు ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్ ,మండల ఉపాధ్యక్షులు పోలేబోయిన రుక్నరావు , మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ , మండల కార్యదర్శి చందా నాగేశ్వరరావు , మండల నాయకులు కొరగట్ల విశ్వనాథం , ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి భరోసా కల్పించిన హ్యాపీ లెఫ్స్ ఫౌండేషన్



**తుంగతుర్తి , విశాల భారతి:** మండల పరిధి లోని కర్విరాల కొత్తగూడెం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలైన పూసపల్లి వెంకటమ్మ కుటుంబానికి 'హ్యాపీ లైఫ్స్ ఫౌండేషన్' చేయూతనిచ్చింది. వెంకటమ్మ కూతురు సాత్విక ఐదో తరగతి చదువుతుండడంతో చదువుకు పేదరికం అడ్డురాకూడదని 3జతల బట్టలు, స్కూల్ బ్యాగ్, పుస్తకాలు, పెన్నులు వారికి 3 నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు 25 కిలోల బియ్యం,5 కిలోల వంట నూనె,పప్పు,ఇతర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాజా బోయిన రాజేశ్మాట్లాడుతూ సమాజంలో ఆకలి చావులు కొంతవరకైనా తగ్గించాలనే ఉద్దేశ్యంతో తాము మా ఫౌండేషన్ ను నడిపిస్తున్నామన్నారు. ఫౌండేషన్ సభ్యులు మల్లేపాక చంటి, సమ్మయ్య, కుమార్, సురేష్ లు పాల్గొన్నారు.

## సొంది వీరయ్యను పరామర్శించిన పొదెం వీరయ్య



**భద్రాచలం, విశాల భారతి:** గిరిజన సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు సొంది వీరయ్య కొంతకాలంగా నరాల వ్యాధితో బాధపడుతున్నారు. హఠాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో కుటుంబసభ్యులు జాయిన్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆయన ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా వైద్యం చేయాలని డాక్టర్లకు సూచించారు. ఆర్థికంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. సొంది వీరయ్య భద్రాచలం ఏజెన్సీ ప్రాంత రక్షణ కోసం గిరిజన సంక్షేమ పరిషత్ స్థాపించి ఎనలేని ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు ఏజెన్సీ చట్టాలు పరిరక్షణ కోసం ఆదివాసీ అస్తిత్వం కోసం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన తొందరగా కోలుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు.

## విద్యుదాఘాతంతో ఆపరేటర్ మృతి



**పినపాక, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు చర్ల మండలానికి చెందిన కొత్తపల్లి రమేష్ పినపాక మండలం విద్యుత్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆ సబ్ స్టేషన్ లోని యాడ్ లో ఫీడర్ ఆన్ చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ ప్రసరించడం తో షాక్ కు గురయ్యాడు. దీనిని గమనించిన విద్యుత్ సిబ్బంది పినపాక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. పరీక్ష నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళమని తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆపరేటర్ మృతి చెందినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**మణుగూరు జడ్పీటీసీ నర్సింహారావు**



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు తహసీల్దార్ ఆఫీస్ ప్రాంగణం లో ఎంపి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా ఆదివారం మణుగూరు జెడ్పిటిసి పోశం నర్సింహారావు, తహసీల్దార్ వి.రాఘవ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పోశం నర్సింహారావు మాట్లాడుతూ రేపటి తరాలకు మొక్కల అవష్యకతను తెలిపడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రేపటి తరాలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు మొక్కల అవసరం గురించి తెలపవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించుకొనే భాధ్యత కూడా మనమే చేపట్టాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 6 విడతలో ప్లాస్టిక్ బ్యాగులను, ప్లాస్టిక్ సంబందించిన వస్తువులను వాడకూడదని, క్లాత్ బ్యాగ్స్ వాడడం వాల్ల మన భూమిని, నీటిని కాపాడుకున్న వాళ్ళము అవుతామని కర్ణన్ చెప్పారు. ఇంతటి మంచి అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ,ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ద్రోహుల కోసమేనా కేసులపాలయ్యింది

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్**

**హైదరాబాద్, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వీరోచితమైన పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించకుంటే, ప్రభుత్వాన్ని దించడం కూడా కష్టమేమి కాదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సులో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఆ నాటి ఉద్యమనేత కేసీఆర్.. సారథ్యంలో తెలంగాణ కోసం కొట్లాడి రాష్ట్రం దిచుకుంటే.. నేడు తెలంగాణ ద్రోహుల వద్ద ఉద్యమకారులు పడి కాపులు కాయవలసి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకేనా తెలంగాణ కోసం కొట్లాడింది అని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం సంతోషించదగ్గ విషయమే కానీ.. ఉద్యమకారుల కోసం కూడా పదివేల కోట్ల బడ్జెట్ తో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో కూడా ఉద్యమకారులను తెలంగాణ సమర యోధులుగా గుర్తించి నెలకు రూ. 25 వేల పెన్షన్ చొప్పున అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి. ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి. గుండేటి ఐలయ్య యాదవ్ నూనె రాజేశం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ జంగా సుదర్శన్ రాంబాబు. సదానంద రెడ్డి గొర్రె రమేష్ చంద్రకళ సమ్మక్క యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**చిట్యాల, విశాల భారతి :** ముదిరాజుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నకరికల్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన పాండవ ముదిరాజ్ (మత్స్యకార్మిక సంఘం) భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ముదిరాజుల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వాలు కృషి చేయలేదని, నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ముదిరాజుల కోసం కమ్యూనిటీ భవనాలను కేటాయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు నిండుగా ఉన్నాయని, ఎనాడు కనివిని ఎరగని రీతిలో చేపలు దొరుకుతున్నాయని అన్నారు. నార్కట్పల్లి మండల పరిధిలో ఉన్న చెరువు సొసైటీలో సభ్యత్వం ఇప్పించాలని ఎమ్మెల్యేని మత్స్య కార్మికులు కోరగా అందరూ సొసైటీనీ ఏర్పాటు చేసుకున్న తర్వాత అధికారులతో మాట్లాడతాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# వడ్డె జానయ్యపై పీడీ యాక్ట్ పెట్టాలి

**సూర్యాపేట,విశాలభారతి:** బీసీ ,ఎస్సీ ,ఎస్టీల భూములను కబ్జా చేసి అనేక అక్రమాలకు పాల్పడిన నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ మీద వందలాది మంది ప్రజలు ఫిర్యాదు చేయడంతో పీడీ యాక్ట్ పెట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో అనేకమంది బీసీ, దళిత, గిరిజన బిడ్డలు, తెలంగాణ ఉద్యమకారులు ఉమ్మడి జిల్లాలో ఎంపీలు గా ఎమ్మెల్యేలుగా, కార్పొరేషన్ చైర్మన్ లుగా, నామినేటెడ్ జిల్లాస్థాయి చైర్మన్ లుగా పదవులను పొందారని అలాంటి నిజమైన బహుజన నాయకుడు మంత్రి జగదీశ్ రెడ్డి పై బహుజనవాదం ముసుగులో అసత్య ఆరోపణలు చేస్తున్న వట్టె జానయ్యను పదవి నుండి తొలగించి బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన హైకమాండ్‌ను కోరారు. జానయ్యపై అనేక భూకబ్జాలు, ప్రజలను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపణలు రావడంతోనే మంత్రి జగదీశ్‌రెడ్డి దూరం పెట్టారన్నారు. అందుకే జానయ్య యాదవ్ నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని సంజయ్ దాస్ గౌడ్ అన్నారు.



# రాష్ట్రంలో కులగణన చేపట్టాలి

**గరిడేపల్లి, విశాల భారతి :** తెలంగాణలో కుల గణన లేకపోవడం వల్ల బీసీ కులాలు తీవ్రంగా నష్టపోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతు ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు అని లెక్క తేలితే జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో ఆయా కులాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడానికి ప్రభుత్వానికి తగు వివరాలు ఉంటాయని,ఒకవేళ పాలకులు మోసగిస్తే అన్యాయానికి గురైన కులాలవారు ప్రభుత్వపై పోరాటం చేసి వారి హక్కులు రాజకీయ రిజర్వేషన్లలో కూడా ఏ కులం వారు ఎంత మంది ఉంటే ఆనిష్పత్తిలోనే అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయిస్తారని అన్నారు. ఈ నెల 28 న కోదాడ,హుజూర్నగర్ రెండు నియోజకవర్గ బీసీల సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మోడేపల్లి కృష్ణమాచారి హాజరవుతున్నారని తెలియజేశారు.

# బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్..

**ఖమ్మం సభలో బీజేపీలో చేరిన జడ్పిటిసి..**

**నర్సింహులపేటవిశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఎదురైంది.అధికార పార్టీ జడ్పిటిసి భూక్య సంగీత కాషాయం జెండా కప్పుకుంది. ఈ మేరకు నర్సింహులపేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నుండి ఖమ్మం సభకు బయలుదేరారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. కాగా సంగీత ఒక సారి ఎంపీటీసీగా రెండు సార్లు జనరల్ స్థానంలో ఎస్టీ సామాజిక వర్గం నుండి పోటీ చేసి జడ్పిటిసిగా గెలుపొందిన కూడా నియోజకవర్గంలో



తగిన ప్రాధాన్యత లేకపోవడం కేవలం రెడ్డి,వెలమ సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తూ అణచివేస్తున్నారని ఆవేదనకు ఆమె గురై బిజెపి పార్టీలోకి చేరినట్లు చెప్పారు.



# ఘనంగా బీఎస్పీ జెండా పండుగ

**మణుగూరు, విశాల భారతి :** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం బీఎస్పీ జెండా పండుగను నిర్వహించాలన్న పిలుపు మేరకు ఆదివారం జెండా పండుగను నిర్వహించారు. మణుగూరు మండలంలోని హనుమాన్ జంక్షన్ లో పినపాక నియోజకవర్గం ఇన్చార్జి అల్లెం కోటి బీఎస్పీ జెండా ఎగరవేసి, బహుజన గీతం పాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు మరియు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు బూర్గుల కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో భోజన సమాజ్ పార్టీని బలోపేతం చేయుటకు గ్రామాల్లో భోజన జెండాను ఎగరవేసి విజయకేతనం జెండా పండుగలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు మల్లేష్ నియోజకవర్గ నాయకులు, తిరుమల మోహన్, బూత్ కమిటీ సభ్యులు నాగరాజు, తిరుమల అంబిక, తిరుమల శ్రావణి, గుమ్మడి అనుష పాల్గొన్నారు.







# రోడ్ల పొడవునా మూల మలుపులు

**కమ్ముకున్న ముళ్ల పొదలు**

**అమనగల్లు,విశాలభారతి:** ఆమనగల్లు మండలంలోని పలు ప్రధాన రహదారులపై ఉన్న మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మలుపుల వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో వాహనదారులు అదుపుతప్పి తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. ముళ్ళ పొదలు రోడ్లకు ఇరువైపుల కమ్మేయడంతో వాహనదారులకు మృత్యుపాషాలు గా మారుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం తో చాలామంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకునే నాధుడే లేడని వాహనదారులు వాపోతున్నారు. ఆమనగల్లు మండలంలోని షాద్నగర్ ప్రధాన రహదారిపై చింతలపల్లి గ్రామ సమీపంలో,అమనగల్లు పట్టణ సమీపంలోని జంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో మలుపు, మూర్తుజపల్లి గ్రామ సమీపంలోని మలుపు,తలకొండపల్లి ఎక్స్ రోడ్ సమీపంలోని మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారుల గుండా నిత్యం వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు, తిరుగుతూ ఉంటాయి .ప్రధాన రహదారులు కావడంతో యు ఆకారంలో ఉన్న ఈ మలుపులు ఈ మనుషులు కొత్తవారికి తెలియక ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మలుపుల వద్ద సూచిక బోర్డు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వేగాన్ని నియంత్రించాలని వాహనదారులు కోరుతున్నారు.



# 29వ రోజుకు చేరిన మన ఊరు మన ఉష కార్యక్రమం

**సుల్తానాబాద్,విశాలభారతి:**సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామాలలో మన ఊరు మన ఉష 29వ రోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి ఉష హాజరై గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న బీఎస్పి ప్రభుత్వంలో అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అలాగే నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి మహిళలకు చిన్న కుటీర పరిశ్రమంలు గ్రామగ్రామాన ఏర్పాటు చేస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా మీరిచ్చే ప్రతి ఒక్క రూపాయితో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి మీ ఆశీర్వాదాలతో విజయం సాధించి, మీరు ఇచ్చిన ప్రతి ఒక్క రూపాయి బీఎస్పీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల రూపంలో మీ ఇంటికి వస్తాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ,అముదల అరుణ,సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షులు ఆషాడపు రాములు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి నర్సయ్య మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, బిఎస్పి నాయకులు సాతూరి రాజేశం, బివిఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, వివిధ మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు బివిఫ్ టీం తదితరులు పాల్గొన్నారు



# దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిది

**జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**

**తొర్రూర్, విశాల భారతి:** భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ గమనాన్ని మార్చడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎనలేనిదని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భావజాల వ్యాప్తి పై మండల స్థాయి సదస్సు నిర్వహించారు. మండల అధ్యక్షులు రాయిశెట్టి యాకేందర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు లు కీలక ఉపన్యాసాలు చేశారు. అంతకుముందు పట్టణంలోని జాతీయ రహదారిపై నీలి జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టంతో కూడుకున్న ఎంతటి సుధీర్ఘమైన ప్రయాణమైనా చిత్తశుద్ధితో, పట్టుదలతో కొనసాగిస్తే కచ్చితంగా గమ్యాన్ని చేరుకుంటామని, ఈ క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలనే తాత్వికతకు అంబేద్కర్ జీవితమే నిదర్శనమని పేర్కొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, మందుల కృష్ణమూర్తి, నాయకులు కమటం మహేష్, బందు నారాయణ దళితరత్న సోమారపు ఐలయ్య రాయిశెట్టి ఉపేందర్, వేర్పుల రమేష్ , మంగళపెల్లి సుధాకర్, ధర్మారపు నాగయ్య, పసులాది వెంకన్న, గిద్దె మహేష్, డొనుక సైదులు పాల్గొన్నారు.




# అన్నదానం - మహాదానం

**లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జూలూరి రమేష్**

**ఆమనగల్లు,విశాలభారతి:** లయన్స్ క్లబ్ మల్టిపుల్ 320లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వీల్స్ అండ్ మిల్స్ ఉచిత సంచార భోజన శిబిరం కార్యక్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ కొత్త శంకరయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారులైన లయన్ సాయి కళ్యాణ్,లయన్ సాయికృష్ణ లు ఆమనగల్లు బస్టాండ్ ఆవరణలోసమకూర్చున్నటువంటి అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జూలూరి రమేష్ ప్రారంభించారు. అన్నదానం మహాదానం అని నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని జూలూరి రమేష్ అన్నారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు.450 మందికి అన్నదానం చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు నటరాజ్ యాదయ్య,అర్థం మనోహర్, ఫాస్ట్ రిజియన్ చైర్మన్ ఎం చంద్రశేఖర్,ఫాస్ట్ జోన్ చైర్మన్ కే రామ్ రెడ్డి, కోశాధికారి కొరివి వెంకటయ్య లయన్స్ క్లబ్ సభ్యులు కే రామ్ రెడ్డి కొండల్ రెడ్డి, పాపిశెట్టి రాము, పాండు రెడ్డి, ఉప్పల రాములు, బిక్కుమాండ్ల వెంకట్, సాయి కృష్ణ,సాయి కళ్యాణ్ పిఆర్ఓ పాష తదితరులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఎస్సైగా ఎంపికైన తేజేశ్వర్ రెడ్డి కి సన్మానం

**బూర్గంపాడు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్ గ్రామంకు చెందిన కళావతి ,తిరిపాలరెడ్డి పెద్ద కుమారుడు తేజేశ్వర్ రెడ్డి ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో సివిల్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన సందర్భంగా మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు ,అధికారులు,స్థానిక గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు సమక్షంలో తేజేశ్వర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ,స్థానిక సర్పంచ్ భూక్యా దివ్య శ్రీ ,మండల తహశీల్దార్ రాజారావు , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజ్ కుమార్ ,ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి హాజరయ్యారు. తేజేశ్వర్ రెడ్డి నీ స్థానిక యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానంలో వుండాలని, గ్రామ పెద్దలు అందరూ తేజేశ్వర్ రెడ్డి నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కైపు సుబ్బిరామి రెడ్డి, దామోదర్ రెడ్డి, పాఠశాల ప్రధానో ద్యాయుడు కొండ్రు వెంకటేశ్వర్లు,స్థానిక సొసైటీ డైరెక్టర్ బి రామ కొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి

**అమనగల్లు,విశాలభారతి:** శ్రీ కంఠమహేశ్వర బోనాల పండుగ సందర్భంగా అమనగల్లు పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ,అభిషేకం నిర్వహించారు..ఈ పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డిని గౌడ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విజిలెన్స్ సిఐ చరమంద రాజు,అమనగల్లు మార్కెట్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, కల్వకుర్తి తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క అల్లాజి గౌడ్, ఉపాధ్యక్షులు గంగ రవి గౌడ్, మండల అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు గజ్జ వెంకటయ్య, గౌడ సంఘం నాయకులు దుసకంటి యాదయ్య, సైదులు గౌడ్, పల్లె నారాయణ ,రాఘవేందర్ గౌడ్,కుమార్ గౌడ్ ,సతీష్ గౌడ్ ,బాలకృష్ణ రాఘవేందర్ ,బిఆర్ఎస్ నాయకులు వడ్డేమోని శివకుమార్ ,చలిచీమల సతీష్ ,సుమన్ నాయక్ ,బన్నేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ సేవాలాల్ మహాలక్ష్మి నాభి శిల బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పిల్లుట్ల రఘు

- అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన పిల్లుట్ల రఘు
- మా జీవితాంతం రుణపడి ఉంటాం అంటున్న తండా వాసులు
- దేవుని ఆశిస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలి
- 4 వేల కోట్ల అభివృధి ఎక్కడో ఎమ్మెల్యే తెలపాలి

**హుజూర్ నగర్,విశాలభారతి:** సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మట్టంపల్లి మండలం సుల్తాన్ పూర్ తండా లో శ్రీ సేవాలాల్ మహాలక్ష్మి నాభి శిల బొడ్రాయి, ముత్యాలమ్మ పండుగ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండుగ గురించి సుల్తాన్ పూర్ తండా ప్రజలందరు కలిసి వచ్చి పార్టీలకు అతీతంగా పిల్లుట్ల రఘు దగ్గరికి వచ్చి మా గ్రామంలో ఎన్నో సంవత్సరాలు గా పక్కన పడి ఉన్న దేవాలయాలను మీరు బాగు చేసి ప్రతిష్ట చేయించాలి అని అడిగిన వెంటనే స్పందించిన రఘు పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని సుల్తాన్ పూర్ తండా కాంగ్రెస్ సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా బొడ్రాయి , మరియు అయ్యగార్ల ఖర్చు దాదాపు 5లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రతిష్ట చేయించారు. అండగా మహోత్సవంలో పాల్గొన్న రఘు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి తండాకు అండగా ఉంటానని అన్నారు. 4వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశానని చెప్తున్న ఎమ్మెల్యే అభివృద్ధి ఎక్కడెక్కడ జరిగిందో నియోజకవర్గం ప్రజలకు తెలపాలని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు తండాలకు చేశానని రాబోయే రోజుల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి పార్టీలకతీతంగా కులమతాల కు అతీతంగా పరిపాలన చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## సంగప్ప ఆద్వర్యంలో భారీగా బీజేపీలో చేరికలు

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో రాష్ట్రంలో అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, రానున్నది బీజేపీ ప్రభుత్వం అని కర్ణాటక బస్వకల్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగార అన్నారు. నారాయణఖేడ్ లో వారం రోజులుగా సాగిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన ముగింపు సందర్భంగా నగరంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. రాష్ట్ర అధికర ప్రతినిధి జెనవాడే సంగప్ప ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు పార్టీ లో చేరారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయారని శరణు అన్నారు. మోడీగారు ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురుగా నిలిపారని చెప్పారు. మోడీగారి పాలనకు యువత గ్రామాల్లో ఆకర్షితులవుతున్నారని సంగప్ప చెప్పారు. బోర్గి, చల్లగిద్ద తాండ, ఎడ్లరేగడి తండా, కొత్తపల్లి, ర్యాల మడుగు, వంగ్దల్ తదితర గ్రామాల నుంచి వందల సంఖ్యలో యువకులకు శరణు సలగార కండువ కప్పి పార్టీలోకీ ఆహ్వానించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకల వేధింపులు ఎక్కువయ్యాయని, ఇంకో రెండు వారాల్లో ఎన్నికల నోటిపికేషన్ వస్తుందని, ఆ తర్వాత వాళ్ల పని ఖతం అని సంగప్ప అన్నారు. బంధులు, గృహలక్ష్మీ పథకం పేరు కేసీఆర్ చేస్తున్న మోసం ప్రజలకు అర్థం అయిందని సంగప్ప పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, డా.రవికుమార్, రజినీకాంత్, నగేష్ యాదవ్, మారూతిరెడ్డి, వివిధ జిల్లాలో మండలాధ్యక్షులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం

- ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకుడు అల్లాబాబు

**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి :** గత 9 ఏండ్లుగా ఉద్యమకారులను విస్మరించి , వారి సంక్షేమాన్ని గాలిలో దీపం లాగా మార్చిన ప్రభుత్వంపై రాబోయే ఎన్నికల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమకారుల హక్కుల కోసం పోరాటం చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకుడు భౌరెశెట్టి అల్లాబాబు పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో పోరాడిన ఉద్యమకారులను కనుమరుగు చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమకారుల హక్కుల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ పై విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లా బాబు మాట్లాడుతూ కష్ట కాలంలో తెలంగాణ ఉద్యమాన్ని బతికించుకున్న ఉద్యమకారుల బతుకులు ప్రశ్నార్ధకంగా మారిపోవడం తెలంగాణ చరిత్ర సిగ్గుతో తలవంచుకునే చందంగా ఇక్కడ పాలకులు పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యావత్ ఉద్యమకారులను ఐక్యం చేసి ఉద్యమ కార్యాచరణలను ప్రకటించి ప్రభుత్వం మెడల్వంచైనా ఉద్యమకారుల హక్కులను సాధిస్తామని వారు హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు నాయకులు గుద్దేటి మల్లయ్య, పల్లె సర్వయ్య, పంతం సురేందర్, అనపురం వెంకన్న గౌడ్, తాళ్ల మల్లయ్య, గాదగాని రమేష్, గంధం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల, విశాల భారతి :** చిట్యాల పట్టణంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సంఘం ఎన్నుకోవడం జరిగింది. సంగం నూతన అధ్యక్షులుగా సిరిబోయిన కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీశైలం, సాగర్ల మహేష్ లను, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు రాము కార్యదర్శులుగా కడారి వెంకన్న నారగోని శీను కోశాధికారిగా రాధారపు గిరి గౌరవ సలహాదారులు గా గుండబైన శీను కొత్తపల్లి నరసింహ ఓరుగంటి వెంకన్న జంగిలి సైదులు కొల్లోజు శ్రీకాంత్ సలహాదారులుగా కొత్తపల్లి నవీన్ నార్గోని మల్లేష్ నామని శీను నల్ల మల్లేష్ శ్రీశైలం కంబాలపల్లి శ్రీశైలం కంబాలపల్లి సత్యనారాయణ ఎడ్ల మురళి లను, కార్యవర్గ సభ్యులుగా జంగిలి సత్యనారాయణ, గుండేబోయిన మహేష్, గుండేబోయిన శివ సాయి, కసిరెడ్డి రాజు, జయకిషన్ లని ఎన్నుకోవడం జరిగింది.

## గంజాయి పట్టివేత



**మోతె, విశాల భారతి :** మోతె మండల పరిధిలోని మామిళ్ళగూడెం, సింగరేణి పల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం గంజాయి రవాణా చేస్తున్నారన్నా సమాచారంతో మోతె ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది వెహికల్స్ ను తనిఖీ చేయగా బలీసర్ బంజారా, శ్రీకర్‌బంజారా అనే ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. పోలీసులు వారి నుంచి 6 కిలోల 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఘనంగా జనార్ధన్ బర్త్‌డే వేడుకలు



**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెంకు చెందిన చేయూతనిద్దాం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తాటి పాముల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి ,రోడ్డు పక్కన నివసిస్తున్న వృద్ధులకు ఫ్రూట్స్ వాటర్ బాటిల్స్ అందించారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మన్ కారుపాటి అంబేద్కర్, జాయింట్ సెక్రెటరీ ఓగోటి లవ కుమార్, ట్రెజరీ సిరిపంగి సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మందుల అజయ్ కుమార్ , సాయి సందీప్, జానీ, అరవింద్, వెంకటేష్ ,అఖిల్, వర ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమం ఉధృతం

- దివ్యాంగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్



**గరిడేపల్లి, విశాల భారతి :** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఐదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దురాజ్ పల్లిలో జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ముఖ్య అతిధిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి మొక్కలు నాటి, నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్.జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధి కారానికి దూరమై వికలాంగుల సమాజం దుర్భర జీవితాలు గడుపుతుందని వికలాంగులకు విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ ఉన్న మాదిరిగానే చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సకలాంగుల ప్రభుత్వాలపై ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఢిల్లీలో ఎర్రకోట పై తెలంగాణలో గోల్కొండ కోటపై వికలాంగుడే జాతీయ జెండా ఎగర వేసే రోజులు వచ్చేంతవరకు రాష్ట్రంలో దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తన పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ రాష్ట్ర నాయకులు గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు మున్న మధు యాదవ్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు గుర్రం నరేష్ రెడ్డి పేర్ల సోమయ్య యాదవ్ జిల్లా సీనియర్ నాయకులు పల్స జానయ్య గౌడ్ జిల్లా యువజన నాయకులు దారావత్ రవీంద్ర నాయక్ సింగిరెడ్డిపాలెం పెద్ద రాములు సింగిరెడ్డిపాలెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

**పాలేరు, విశాల భారతి :** ఖమ్మంలో ఆదివారం జరిగిన రైతు గోస బిజెపి భరోసా భారీ బహిరంగ సభకు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు ఆధ్వర్యంలో తిరుమలయపాలెం మండలం లోని రఘునాధపాలెం, కాకరవాయి ,పాతర్లపాడు బచ్చోడు, బీరోలు, సుబ్లేడు వివిధ గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ,రైతులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నరేందర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు చేసింది ఏమీ లేదని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. భారీ బహిరంగకు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, రైతులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, యువ మోర్చా మండల అధ్యక్షులు గంట్ల లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బోడ వెంకట్ రామ్ పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన తీజ్ సంబరాలు

బానోత్ దేవేందర్ నాయక్.

**మహబూబాబాద్ కురవి, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం లోని బంచరాయితండ లో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ (బోరడి ఝుప్కెరో) తీజ్ పండుగ లోనే బోరడీ ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్ళని ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టలో గోధుమలను చలే రోజు సాయంత్రం బోరడీ ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు. ఏడవ రోజు (ఢమోళి చర్మో ) రొట్టెలు బెల్లం కలిపిన ముద్దను మేరా మా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్నే ఢమోళి అంటారు. తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి (డోక్ర) అమ్మాయి (డోక్రీ) ప్రతిరూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు. పెళ్లి కానీ ఆడపిల్లలు తమను డోక్రీలుగా ఊహించుకుంటారు. పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్ళవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు. వారిని ఓదార్చుతూ.. సోదరులు ఆట పట్టిస్తూ బావ ఊరు సవారు ఇలా కొంచెం దుఃఖం కొంచెం ఆనందంతో కొనసాగుతుంది. యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ ను బంజారాలు ఘనంగా జరుపుకుంటారు. తీజ్ నిమజ్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరామా భవాని సేవాభయా (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ శరత్ నాయక్, సీతారాం సాదు, మాలు సాదు, బిచ్చ సాదు, పున్నం, రామారావు, భరత్, రాములు, భాస్కర్, సుధాకర్, కిషోర్, తదితరులు గ్రామ వాసులు పాల్గొన్నారు.

## సుదర్శన క్రియ ఆరోగ్యానికి మేలు

పల్లపు బుద్ధుడు



**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంగ్ సుదర్శన క్రియ కార్యక్రమం ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. సుదర్శన క్రియ ద్వారా మనలోని శ్వాస ప్రక్రియ ఎంతో ఉత్సాహంగా ప్రశాంతంగా తీసుకోవడానికి వీలు కల్పిస్తూ ఈ యొక్క లాంగ్ సుదర్శన క్రియ ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. కొల్లోజు శ్రీకాంత్, ఖమ్మం పాటి సతీష్, పాకాల సత్యనారాయణ, రూపాని రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

15 మందికి తీవ్ర గాయాలు , ఒకరి పరిస్థితి విషమం

**నూతనకల్, విశాల భారతి :** ఆర్టీసీ బస్సు వెనక నుండి లారీ ఢీ కొట్టిన ఘటన నూతనకల్ మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామం శివార్లో జరిగింది .బాధితులు ,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో 365 జాతీయ రహదారిపై బంగ్లా నుండి సూర్యాపేటకు వెళ్తున్నటువంటి ఆర్టీసీ బస్సును వెనకాల నుండి లారీ కొట్టడంతో బస్సు రోడ్డు కింది వైపుగా దూసుకెళ్లింది .ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది క్షత గ్రత్తులను 108 అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.



# బన్నీ రికార్డ్ మైల్‌స్టోన్..

స్నేహం కోసం ప్రేమను త్యాగం చేసే 'ఆర్య' ఆయన. దేశ ముదురుగా కనిపించినా.. జులాయిగా తిరిగినా.. డీజే అంటూ యాక్షన్ చేసినా.. ఆయన అభిమానులు ఫుల్ హ్యాపీ. ప్రొఫెషనల్, పర్సనల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేసే సరైనోడు ఆయన. 'విలువలే ఆస్తి' అని తండ్రి కోసం ఏదైనా చేసే ఓ మంచి కొడుకు. అన్న కోసం ఎవడినైనా ఎదురించగలే రేసుగుర్రం. ఆయనే... ఆడా.. ఈడా ఉంటూ అటు క్లాస్ ఆడియన్స్‌ను, ఇటు మాస్ ప్రేక్షకులను అలరిస్తున్న బాక్సాఫీస్ పుష్ప రాజ్ ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్. తాజాగా ఆయన.. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరు..' అంటూ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డుకు ఎంపికై చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ యాక్టింగ్, డైలాగ్ డెలివరీ, డ్యాన్స్.. ఇలా అన్నీ ఇండియావైడ్‌గా సినీ ప్రేక్షకులను తన మాస్ అవతార్‌తో మెప్పించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసులు కురిపించడంతో పాటు బన్నీ ఖాతాలోకి పలు రికార్డులు కూడా చేరాయి. తాజాగా ఈ చిత్రంతో ఇప్పుడు బన్నీ నేషనల్ అవార్డును కూడా సొంతం చేసుకుని.. తెలుగు సినిమా తలెత్తుకునేలా చేశారు. అయితే ఈ అవార్డుతో ఆయన తన అవార్డ్స్ లిస్ట్‌లో ఓ మైలురాయిని చేరుకున్నారు. తాజా నేషనల్ అవార్డ్‌తో కలిపి తన కెరీర్‌లో 50వ అవార్డుకు చేరుకున్నట్టుగా తెలుస్తోంది. 'విజేత', 'స్వాతిముత్యం' వంటి సినిమాలతో బాలనటుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన 'డాడీ' సినిమాలో డ్యాన్సర్‌గా ఓ చిన్న పాత్రలో మెరిశారు. ఆ తర్వాత 'గంగోత్రి'తో హీరోగా తెరంగేట్రం చేసి తొలి సినిమాతోనే అవార్డును అందుకున్నారు. అప్పటి నుంచి కెరీర్‌లో ఎదురైన ప్రతి సవాల్‌ను, విమర్శలను స్వీకరించి నటుడిగా తనని తాను అద్భుతంగా మలుచుకున్నారు. ఆ తర్వాత పలు సినిమాలు చేసి స్టార్‌గా ఎదిగారు. అయితే ఈ జర్నీలో తాను నటించిన ప్రతి సినిమాతో ఏదో ఒక అవార్డును ముద్దాడారు. అలా ఇప్పటివరకు 50 అవార్డులను స్వీకరించారు. వాటిలో గంగోత్రికి 3, ఆర్య 4, బన్నీ 1, దేశముదురు 2, పరుగు 5, ఆర్య 22, వేదం 3, బద్రినాద్ 1, ఇద్దరు అమ్మాయిలతో 1, రేసుగుర్రం 5, సన్నాఫ్ సత్యమూర్తి 1, రుద్రమదేవి 6, సరైనోడు 2, అలవైకుంఠపురంలో 4, పుష్ప 4(జాతీయ అవార్డుతో కలిపి), ఇంకా పలు అవార్డులను కూడా ముద్దాడారు.



# మోర్ గ్లామర్‌గా శ్రియా

శ్రియా శరణ్ పరిచయం అవసరం లేని పేరు. ఒకప్పుడు టాలీవుడ్ ని ఏలిందనే చెప్పొచ్చు. నిజానికి చాలా మంది హీరోయిన్లు వయసు పెరిగే కొద్దీ అందం తగ్గిపోయి కనిపిస్తారు. కానీ, శ్రియ విషయంలో మాత్రం రివర్స్ జరుగుతుందోని చెప్పొచ్చు. ఆమె సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా ముద్దుగా ఉండేది. ఇప్పడు మాత్రం టూ హాట్ గా తయారైంది. నిజంగా ఆమెను చూస్తుంటే వయసు పెరగడం ఆగిపోయిందా అనే సందేహం కలుగుతుంది. ప్రస్తుతం వయసు ఆమె వయసు 40ఏళ్లు కానీ, ఇప్పటికీ చూడగానే ఆకట్టుకునే అందంతో మెరిసిపోతుంది. ఇక, సోషల్ మీడియాలోనూ చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పడు తన ఫోటోలను షేర్ చేసి మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. తాజాగా కూడా అలానే కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఫ్లోరల్ లెహంగాలో మెరిసిపోయింది. లెహంగాలో తన ఎద అందాలు క్లియర్ గా కనిపించేలా ఆమె ఫోజులు ఇచ్చింది. నిజంగా చెప్పాలంటే, ఈ లుక్ లో ఆమెను చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదు. ఇక, తన డ్రెస్ కి సూట్ అయ్యేలా బుట్టలు ధరించింది. ఓ వైపు ట్రెడిషనల్ గానూ, మరో వైపు వెస్ట్రన్ గానూ కనపడుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# నితిన్ 'తమ్ముడు' సినిమా లాంచ్



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరో క్రేజీ కాంబినేషన్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో "తమ్ముడు" సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఈ సినిమా ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ ఫైనాన్షియర్ ప్రసాద్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు అనిల్ రావిపూడి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వంశీ పైడిపల్లి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. దిల్ రాజు నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రానికి "దంగల్, కహానీ,తారే జమీన్ పర్ లాంటి సక్సెస్ ఫుల్ చిత్రాలకు పనిచేసిన సత్యజిత్ పాండే (సేతు) సినిమాటోగ్రాఫర్ గా పనిచేయనున్నారు. సెప్టెంబర్ 1 నుండి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. ఈ సినిమా నుంచి మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఈ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో తమ్ముడు సినిమా లాంచ్ అవడం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 'చంద్రముఖి –2' చాలా గొప్ప విజయాన్ని సాధిస్తుంది

: రాఘవ లారెన్స్



స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో అలరించున్నారు. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తోన్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా 'చంద్రముఖి 2' సినిమాను సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లారెన్స్ మాట్లాడుతూ ''పెద్ద పెద్ద స్టార్ హీరోలతో సినిమాలు చేసే సుభాస్కరన్‌గారు నాతో సినిమా చేస్తారా? అని అనుకున్నాను. కానీ చంద్రముఖి 2 వంటి ఓ గొప్ప సినిమాను లార్జర్ దేన్ లైఫ్ మూవీలా నిర్మించారు. ఆయన బ్యానర్‌లో సినిమా చేయటం ఎంతో గర్వంగా ఉంది. ఇక మా డైరెక్టర్ వాసుగారి గురించి చెప్పాలంటే ఆయనకు నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. 'చంద్రముఖి 2'ను కూడా ఎంతో గొప్పగా తెరకెక్కించారు. కంగనా రనౌత్‌గారు ఈ సినిమాలో నటిస్తారని తెలియగానే ఆశ్చర్యపోయాను. ఆమె ఎలా ఉంటారోనని టెన్షన్ పడ్డాను. ఆమె సెట్స్‌లోకి గన్‌మెన్స్‌తో సహా వచ్చింది. అప్పుడు నాలో ఇంకా భయం పెరిగిపోయింది. తర్వాత నా రిక్వెస్ట్ మేరకు ఆమె గన్ మెన్స్‌ను సెట్ బయటే ఉంచారు. అప్పటి నుంచి ఆమెతో ఫ్రెండ్ షిప్ చేయటం ప్రారంభించాను. 'చంద్రముఖి 2' వంటి గొప్ప సినిమా చేశాం. తప్పకుండా ఈ సినిమా అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది'' అన్నారు. బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ మాట్లాడుతూ ''నేను నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన ఇన్నేళ్లలో 'చంద్రముఖి 2' వంటి గొప్ప సినిమా చేయలేదు. అసలు విషయమేమంటే.. లారెన్స్ మాస్టర్ చాలా మందికి పెద్ద ఇన్‌స్పిరేషన్. ఆయన చిన్న డాన్సర్‌గా కెరీర్ స్టార్ట్ చేసి ఇప్పుడు హీరో, దర్శకుడు రేంజ్‌కు ఎదిగారు. ఎంతో సుభాస్కరన్‌గారు ఎంతో మంచి వ్యక్తి. చాలా ప్యాషన్‌తో గొప్ప సినిమాలను నిర్మిస్తున్నారు. ఆయన రూపొందించిన చంద్రముఖి 2 మంచి విజయాన్ని సాధిస్తుంది'' అన్నారు.

# ఏ మాస్టర్ పీస్ ప్రీ టీజర్ రిలీజ్



శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". అరవింద్ కృష్ణ, అషు రెడ్డి లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు. ఏ మాస్టర్ పీస్ సినిమా నుంచి తాజాగా ప్రీ టీజర్ ను రిలీజ్ చేశారు. సూపర్ హీరోను పరిచయం చేస్తూ స్టన్నింగ్ విజువల్స్, డైలాగ్స్ తో ఈ ప్రీ టీజర్ ఆకట్టుకుంది. "ఏ మాస్టర్ పీస్" ప్రీ టీజర్ చూస్తే..సమాజంలో జరిగే నేరాలపై స్పందించడం చిన్నప్పటి నుంచే అలవాటు చేసుకుంటాడు హీరో. అతన్ని తల్లి మందలిస్తూ ఉంటుంది. కోరుకున్నట్లే పెరిగి పెద్దయ్యాక సూపర్ హీరో అవుతాడు. చిన్నప్పుడు గొడవలు ఎందుకని చెప్పిన తల్లే...అతను సూపర్ హీరో అయ్యాక..వాడు ఎదురొస్తే డీల్ చేయగలిగే దమ్ము మీకుందా అంటూ ధైర్యంగా సవాల్ చేస్తుంది. బలమున్న వాడిని పట్టుకోవాలంటే పవర్ కావాలి. కానీ నీలా బలం ప్లస్ పవర్ ఉన్నవాడిని పట్టుకోవాలంటే ఎమోషన్ కావాలి..అంటూ ప్రీ టీజర్ లో వచ్చిన డైలాగ్స్ పవర్ ఫుల్ గా ఉన్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణ తుది దశలో ఉన్న "ఏ మాస్టర్ పీస్" సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పిరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. గతంలో ఈ సినిమా నుంచి విడుదల చేసిన హీరో అరవింద్ కృష్ణ ఫస్ట్ లుక్, సూపర్ విలన్ మనీష్ గిలాడ్ ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.



# టాలెంట్, గ్లామర్ ఓకే.. కానీ లక్కే..

ప్రతి హీరోయిన్ చిత్రసీమలోకి కోటి ఆశలతోనే అడుగు పెడుతుంది. తమ మొదటి సినిమా భారీ హిట్ సాధించాలనే ఆశ పడుతుంది. కానీ అది అందరికీ వర్కౌట్ అవ్వదు. ఎందుకంటే గ్లామర్, యాక్టింగ్ టాలెంట్ మాత్రమే సరిపోదు. కూస్తంత అదృష్టం కూడా ఉండాలి. అప్పడే వారికి సక్సెస్‌లు క్యూ కడతాయి. లేదంటే మొదట్లో రెండు మూడు అవకాశాలు వచ్చినా తర్వాత ఫేడ్ ఔట్ అవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ఇప్పడు హీరోయిన్ సాక్షి వైద్య పరిస్థితి ఇలా లేదు కానీ.. స్టార్టింగ్ స్టేజ్‌లో ఉంది. ఈమె ఎన్నో ఆశలతో అఖిల్ అక్కినేని 'ఏజెంట్' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. భారీ బడ్జెట్, అంచనాలతో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్‌గా నిలిచింది. 'ఏజెంట్' ఫ్లాప్ అయినా ఆమె రెండో సినిమా కూడా భారీ బడ్జెట్‌తోనే రూపొందింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన 'గాండీవధారి అర్జున' సినిమాలో కథానాయికగా నటించింది. ఈ సినిమాపై ఆమె బోలెడన్నీ ఆశలు పెట్టుకుంది. కానీ ఇప్పడా చిత్రం తాజాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఆమెకు నిరాశనే మిగిల్చింది. దీంతో ఆమె ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్‌లు పడ్డాయి. ఇక ఈ వరుస ఫ్లాప్‌లు అందుకోవడంతో మూవీలవర్స్ ఆమె సజెషన్స్ చేస్తున్నారు. కథల ఎంపికలో జాగ్రత్తగా ఉండమంటూ చెబుతున్నారు. లేదంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అంటున్నారు. అయితే ఇప్పడామె చేతిలో కూడా పలు ప్రాజెక్ట్‌లు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్ మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో ఆమె ఓ ఛాన్స్ అందుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలో శ్రీలీల మెయిన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సాక్షి వైద్యను సెకండ్ హీరోయిన్‌గా ఎంపిక చేసినట్టు అంటున్నారు. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది. ఏదీ ఏమైనా.. సాక్షి ఇకపై కథల ఎంపికలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది. చూడాలి మరి ఆమె ఫేట్ ఎలా ఉందో? ఎలాంటి కథలతో ఇకపై ఆడియెన్స్ ముందుకు వస్తుందో.

# స్పెషల్ పోస్టర్ శివానికి బర్త్ డే విషస్

సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు". ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరోయిన్ శివాని నాగరం బర్త్ డే సందర్భంగా స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసింది చిత్రబృందం. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాలో ఆమె నటిస్తున్న వరలక్ష్మి క్యారెక్టర్ లుక్ ను ఈ బర్త్ డే పోస్టర్ లో రివీల్ చేశారు. వరలక్ష్మి లుక్ చూస్తుంటే ఆమె పాత్ర సినిమాలో పక్కింటి అమ్మాయి క్యారెక్టర్ లా ఉంటుందని తెలుస్తోంది. క్యాజువల్ డ్రెస్ లో ఆమె కాలేజ్ కు వెళ్తున్నట్లు పోస్టర్ లో చూపించారు. హీరో మల్లి లాగే వరలక్ష్మి క్యారెక్టర్ కూడా నేచురల్ ఫీలింగ్ కలిగిస్తోంది. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్ లో సుహాస్ కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది సినిమా. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమా టీజర్ ను త్వరలో రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.